ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు



శుక్రవారం 2 ఆగస్టు 2024



మున్నంగి నుంచి ఐదు కిలోమీటర్ల మేర కరకట్టపై ఇసుక కోసం బారులు తీరిన లారీలు

ఇసుక సీరియల్.. చీటీ రూ. 2500

డబ్బు, మద్యం సీసా ఇస్తారా! అయితే మీకు వెంటనే ఇసుక లోడ్ అయిపోతుంది. ఇవేమీ ఇచ్చుకోలేమంటారా!... మూడు నుంచి నాలుగు రోజులు కరకట్టపై పడిగాపులు పడాల్సిందే. ప్రభుత్వం ఇస్తున్నది ఉచిత ఇసుకే కదా! ఇట్టే లోడ్ చేయించుకుని ఇంటికి పట్టుకెళ్లిపోవచ్చని లారీ తీసుకుని వెళితే మీకు చుక్కలు కనిపించాల్సిందే. దళారులు, సిబ్బంది కుమ్మక్కయి ఉచిత ఇసుక నుంచి తైలం పిండేస్తున్నారు. ఇసుక రీచ్‌లన్నీ లేకపోవటం, ఇసుక గుట్టలకే అనుమతి ఇవ్వటంతో, అవి ఉన్న నాలుగైదు చోట్ల దళారులు, సిబ్బంది కలసి వినియోగదారులను నిలువునా దోచేస్తున్నారు. ప్రభుత్వం నిర్మాణదారులకు ఇసుకను ఉచితంగా ఇద్దామని ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుని, కేవలం లోడింగ్ ఖర్చులు మాత్రమే చెల్లించి ఇసుక తీసుకువెళ్లొచ్చని ప్రకటిస్తే, చివరకు ఇసుక కొన్నంత రేటుకు రెట్టింపు వసూళ్లతో వినియోగదారుడికి 'ఉచిత' ఇసుక గుప్పెడు కూడా దొరకనివ్వటంలేదు. ప్రభుత్వం చెప్పిన పద్ధతి ప్రకారం ఇసుక కోసం వెళ్లి ఒక లారీ ఇసుక తెచ్చుకోవాలంటే కనీసం మూడు నుంచి ఐదు రోజులు కరకట్టపై పడిగాపులు పడాల్సిన దయనీయ పరిస్థితి.

- ఇసుక సీరియల్ నంబర్లు నల్లబజార్‌లో
- లోడింగ్ దగ్గర దళారులు, సిబ్బందిదే రాజ్యం
- డబ్బు, మద్యానికి సీరియల్ చీటీల అమ్మకం
- అధికారులు, విలేకరులకు వాటాలివ్వాలట...
- అధికార పార్టీ నాయకుల పేరు చెప్పి సిబ్బందే బరితెగింపు
- ఒక్కో చీటీ రూ. 1500 నుంచి రూ. 2,500
- డబ్బిస్తే వెంటనే లోడింగ్... మందు బాటిలిస్తే అదే రోజు ఇంకో లోడ్
- లేకుంటే నాలుగు రోజులకో లోడ్
- మున్నంగిలో బరితెగింపు...

తెనాలి, ఆగస్టు 1, (ఆంధ్రజ్యోతి): ఒక లారీ ఇసుక కావాలంటే ప్రభుత్వం రూ. 2,500 చెల్లించాలని కూలి రేటు నిర్ణయిస్తే, అంతే మొత్తం సిబ్బందికి సమర్పించుకుంటే కానీ ఇసుక లోడ్ కాని పరిస్థితి. ట్రాక్టర్‌కు మినహా 6 చక్రాల లారీకి సీరియల్ నంబర్ వెంటనే కావాలంటే రూ. 1500, పది చక్రాల లారీకి సీరియల్ స్లిప్ కావాలంటే రూ. 2,500 చెల్లించాల్సిందే. లేకుంటే లారీ లోపలికి దిగదు. కొల్లిపర మండలం మున్నంగిలో ఇదేతరహా బరితెగింపు రాజ్యమేలుతోంది. అదేమని అడిగితే పాత సీరియల్ ఇంకా కాలేదంటూ వరుసలో ఉన్న లారీలను వరుసలోనే నిలబెట్టి వారికి డబ్బిచ్చిన లారీలను ఒక్క గంటకూడా నిలవనివ్వకుండా ఒక్క రోజులోనే ఒకటి నుంచి మూడు లోడుల ఇసుక ఇప్పించేస్తున్న పరిస్థితి. గురువారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కొల్లిపర మండలం వస్తుండటంతో ఎక్కడ ఇసుక రీచ్‌కు వస్తారో! ఏ తనిఖీలు చేసి ఎక్కడ చర్యలకు దిగుతారోనన్న భయంతో మధ్యాహ్నం 12 గంటల లోపే 90 లారీలకు లోడ్ చేసి పంపేయటం విశేషం. ఆదివారం నుంచి ఇసుక కోసం పడిగాపులు కాస్తున్నవారికి ఉపశమనం లభించిందంటే, కచ్చితంగా ఇసుక సీరియల్ నంబర్ల ప్రకారం రోజూ లోపలికి అనుమతిస్తే రోజుల తరబడి లారీలు నిలిచి ఉండాల్సిన పని ఉండదు. లోపల ఏం జరుగుతుందనేది బహిరంగ రహస్యమే అయినా, లోపం మాత్రం సరిచేసేవారు కరువయ్యారు. దీంతో ప్రభుత్వం ఉచితంగా వినియోగదారునికి ఇసుక ఇద్దామన్నా మధ్య దళారులు దానిని ఆచరణలో అమలు కానివ్వకుండా అప్రతిష్టతెచ్చే ప్రయత్నాలు బహిరంగంగానే చేస్తున్నారు.

ప్రభుత్వ నిర్ణయం ఘనం... ఆచరణే అమ్యామ్యాల మయం

ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నట్టు ఆదేశాలిచ్చాక ముందుగా గత ప్రభుత్వ కాలంలో అక్రమంగా ఒడ్డున నిల్వ ఉంచిన భారీ ఇసుక గుట్టలను ఇచ్చేందుకు అనుమతులిచ్చారు. ప్రకాశం బ్యారేజి దిగువున మున్నంగి, కొల్లిపరలోనే అవకాశం ఉంటే, ఎగువున మాత్రం లింగాయపాలెం, తాళ్లాయపాలెం, వైకుంఠపురం దగ్గర ఇసుక గుట్టలకు అనుమతి ఇచ్చారు. దీనికోసం రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, ఎంపీడీఓ, సచివాలయ సిబ్బందిని ఒక్కో చోట 20 మందికిపైగా సిబ్బందిని ఏర్పాటుచేసి మరీ వినియోగదారునికి అసౌకర్యం కలగకుండా ఇచ్చేందుకు ప్రభుత్వం పగడ్బందీ ఏర్పాట్లే చేసింది. ఇసుక లోడ్ కూడా గత ప్రభుత్వ కాలంలో ఓవర్ లోడ్‌లా కాకుండా, ట్రాక్టర్‌కు 5 టన్నులు, ఆరు చక్రాల లారీలకు 10 టన్నులు, పది చక్రాల లారీలకు 20 టన్నుల ఇసుక లోడ్‌కు అనుమతినిచ్చారు. అయితే ఒక్కో రీచ్ దగ్గర లారీలు బారులు తీరితే ఏ రోజుకారోజు నిలిపి ఉన్న లారీల దగ్గరకే అధికారులు వెళ్లి సీరియల్ నంబర్ వేసి ఇవ్వటం, దాని ప్రకారమే లోనికి అనుమతించి, లోడింగ్ ఛార్జీల చెల్లింపులు చేయించటం ఒక క్రమ పద్ధతిలోనే జరిగిపోయాయి. అయితే వీటిలో రీచ్‌లున్న ప్రాంతాల్లో స్థానిక నేతలకు ఒత్తిడులు రావటంతో కొన్ని లారీలకు సీరియల్‌తో పనిలేకుండా ప్రయారిటీ పేరుతో ఎప్పుడు లారీ వచ్చినా వరుసలో ఆగకుండా నేరుగా లోడింగ్‌కు వెళ్లేలా సిఫార్సులు చేయించారు. ఈ అవకాశం వచ్చిందోలేదో వెంటనే దళారులు పుట్టుకొచ్చేశారు. వారు సిబ్బందితో కుమ్మక్కయిపోయి నాయకుల పేర్లు చెప్పి చీటీల అమ్మకానికి బరితెగించేశారు. నేతలు చెప్పిన లారీలు పదుల సంఖ్యలో ఉంటే, వీరు మాత్రం వందల సంఖ్యలో అక్రమ పద్ధతిలో లారీలకు అదనపు వసూళ్లచేసిమరీ ఇసుక ఇప్పించేస్తున్నారు.

నేతలు.. అధికారులు.. విలేకరులకు వాటాలని చెప్పి..

సీరియల్ తప్పించి వారికిష్టమొచ్చిన లారీలకు ఒకటికి మించి ఇసుక లోడ్‌కు అవకాశం కల్పిస్తూ ఒక్కో ట్రిప్‌కు రూ. 2,500 వసూలు చేస్తున్నారు. అంటే ఒకలారీ ఆ రోజులో మూడు ట్రిప్‌లు వేసిందనుకుంటే ఆ లారీనుంచే రూ. 7,500 వసూలు చేస్తున్నట్టు. ఇట్లా రోజుకు 60 నుంచి 80 లారీల వరకు అవకాశం ఇస్తున్నారు. అంటే ఎంత భారీ మొత్తంలో దళారులు, సిబ్బంది కలసి చేతివాటం చూపించి నేతల పేర్లు ఉపయోగించుకుని దోచేస్తున్నారనేది అర్థమవుతుంది. పోనీ లోడింగ్ పెద్దగా కావటంలేదా! అంటే అదీలేదు. రోజుకు 200 నుంచి 280 వరకు లారీలకు లోడ్ చేసేస్తున్నారు. మున్నంగి-వల్లభాపురం మధ్య అటు, ఇటు ఐదు నుంచి ఆరు కిలోమీటర్లమేర లారీలు కరకట్టకు ఇరువైపులా ఆగిపోయి ఉంటున్నాయి. దీనికి తోడు కట్టకు అంచున నిలువుగా నిలపకుండా సీరియల్ తప్పించేసి ఎప్పుడు కావాలంటే అప్పుడు గుట్టల దగ్గరకు వెళ్లే లారీలు ముందుభాగం కరకట్టపైకి ఉండేలా పెడుతుండటంతో కరకట్ట సగంపైగా ఆక్రమించేస్తున్నాయి. ఇదే పరిస్థితి రెండు పక్కల ఉండటంతో రేపల్లె-విజయవాడ బస్సు వెళ్లటానికి, చివరకు కార్లు వెళ్లటానికి కూడా గంట కొద్దీ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. అయితే బిల్లుల దగ్గర ఇద్దరు, ముగ్గురు పోలీస్ సిబ్బంది ఉంటున్నా వారిలో ఒకరిద్దరు పోలీసులు మాత్రం దొంగ స్లిప్‌లు ఎవరు తీసుకుంటున్నారో చూసుకుని, వారిదగ్గర నుంచి వాటాలు రాబట్టుకునే పనికే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శ ఉంది. వీరు కనీసం లారీలు అడ్డదిడ్డంగా పెడుతున్నా వాటిని వారించకుండా, క్రమ పద్ధతిలో పెట్టించకుండా వదిలేస్తుండటంతో సమస్య మరింత జఠిలమవుతోంది. నేరుగా లారీలు తీసుకవెళ్లిన వినియోదగారులే అదంతా చూడలేక అదేమని ప్రశ్నిస్తే ఈ మొత్తం వాటాలు మాకొక్కరికే కాదని, ఒక్కో స్లిప్‌కు వచ్చిన డబ్బు నేతలకు, మాపై అధికారులకు, చివరకు విలేకరులకు కూడా ఇవ్వాల్సిందేనని, మొత్తం మేము తినటంలేదని బహిరంగంగానే చెప్పటం వీరి బరితెగింపునకు నిదర్శనం.

సీరియల్ చీటీలు... డబ్బు, మద్యానికి అమ్మకం

ఒక ట్రాక్టర్ ఇసుకకు మున్నంగి వంటి రీచ్‌లలో టన్నుకు రూ. 250 చొప్పున ప్రభుత్వం నిర్ణయించిన కూలి రేట్ల ప్రకారం రూ. 1250 చెల్లించాలి. 6 చక్రాల లారీలకు రూ. 2,500 చెల్లించాలి. 10 చక్రాల లారీలకు రూ. 5వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ రేట్ల ప్రకారం వినియోగదారుడు చెల్లిస్తే ఇసుక తీసుకువెళ్లొచ్చు. అయితే ఇక్కడ దీనిప్రకారం జరగటంలేదు. ఇక్కడ దళారులదే ఇష్టారాజ్యం. సిబ్బందికీ వాటాలు అందుతుండటంతో వారు చెప్పినవారికి స్లిప్‌లు ఇచ్చేస్తున్నారు. ఇసుక అనుమతిచ్చిన మొదట్లో ఆగిన లారీల దగ్గరకే సిబ్బంది వెళ్లి సీరియల్ నంబర్‌తోపాటు బిల్‌కూడా ఇచ్చేసేవారు. ఆ సీరియల్ ప్రకారం లారీలను పోలీసులు లోపలకు అనుమతిస్తే, లోపలకు వెళ్లాక ఆన్‌లైన్ విధానంలో డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఆ డబ్బు కట్టేశాక లోడింగ్ దగ్గర ఇసుక లారీలకు నింపుతారు. అయితే ఇసుక కొరత, డిమాండ్ ఎక్కువ కావటంతో దళారులు, సిబ్బంది కుమ్మక్కయి ఇసుక స్లిప్‌లను అమ్మేస్తున్నారు. లారీల దగ్గరకు వెళ్లకుండా ముందుగానే దళారులకు ఒక్కొక్కరికి పది నుంచి 20 స్లిప్‌లు సీరియల్ నంబర్ వేసి ఇచ్చేయటం పరిపాటిగా మారిపోయింది. మరో విశేషమేమంటే ఆ సీరియల్ నంబర్ లున్న స్లిప్ తీసుకునేవారికి అసలు లారీకూడా వెంట ఉండకపోవటమే. ఒక్కమాటలో చెప్పాలంటే వీరికి ఇసుకే అవసరం ఉండదు. కేవలం నల్లబజార్‌లో స్లిప్‌లను అమ్మేందుకు వారు సిద్ధమవుతున్నారు.

మంత్రి మనోహర్ వస్తున్నారని..

వారం నుంచి ఇసుక లోడ్ కాకుండా ఉన్న లారీలు, కిలోమీటర్ల పొడవున నిలిచిన లారీలకు గురువారం మధ్యాహ్నం లోపే ఇసుక లోడింగ్ జరిగిపోయింది. ఎవరినీ బ్రతిమాలకుండా, సీరియల్ కోసం బారులుతీరి నిలబడాల్సిన పనిలేకుండా అంతా మాయ జరిగినట్టు జరిగిపోయింది. రోజులతరబడి నిరీక్షించినవారికి ఏం జరుగుతుందో! సిబ్బందిలో ఇంత చిత్తశుద్ధి ఎందుకు వచ్చిందో చాలా సేపు అర్థంకాలేదు. తీరా ఏంటాఅని ఆరాతీస్తే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పెన్షన్‌ల పంపిణీ కోసం కొల్లిపర మండలంలో పర్యటించనుండటమేనని తెలిసి ఇసుక వినియోగదారులు సంతోషపడిపోయారు. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటలలోపే 90 లారీలకు లోడింగ్ అయిపోయిందంటే, అదికూడా సీరియల్ ప్రకారం జరిగిందంటే ఆశ్చర్యమే. అంటే అంతా సక్రమంగా జరిగితే ఒక్క లారీ కూడా ఒక పూటకు మించి నిరీక్షించాల్సిన పనిలేదన్నమాట. మనోహర్ గతంలో కొల్లిపర ఇసుక గుట్టల దగ్గర ఆకస్మిక తనిఖీలు చేసి లోపాలపై అధికారులపై మండిపడటం, మరోసారి జరిగితే ఉపేక్షించమని, చర్యలు తప్పవని హెచ్చరించిన విషయం తెలిసిందే. అయితే గురువారం కూడా ఆయన కొల్లిపర వచ్చిన సందర్భంలో ఆకస్మికంగా తనిఖీ చేస్తారేమోనని సిబ్బందే బిల్లుల పాకల దగ్గర కూర్చోకుండా లారీల దగ్గరకే వచ్చి సీరియల్ నంబర్ ఇవ్వటం, ఇచ్చిన లారీల ఫోటోలు బిల్లింగ్ సిబ్బందికి పెట్టటం వంటివి చేసేశారు. అటు పోలీసులు కూడా అన్నీ సక్రమమైన పద్ధతిలో తీసుకొచ్చారు. అంటే లోపం లోడింగ్‌లో కాదని, సిబ్బంది, దళారుల పాత్రపైనే ఆధారపడిఉందనేది దీనిద్వారా అర్థమవుతున్న విషయమే. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ దళారుల దోపిడీకి అడ్డుకట్ట వేస్తారో! లేదో చూడాలి.



సీరియల్ నంబర్ వేసి, బిల్ ఇచ్చే క్యాబిన్ వద్ద ఒకవైపు వరుసలో బిల్‌కోసం బారులు తీరితే, మరో కిటికీ దగ్గర దళారులిచ్చిన స్లిప్‌లకు బిల్లులు తీసుకునేందుకు గుమికూడిన చిత్రం

మున్నంగిలోనే ఎందుకు కట్టడి కావటం లేదో! నేతలకే ఎరుక. గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని లారీలే కాకుండా ఇక్కడికి కృష్ణా జిల్లా లారీలు భారీగానే వచ్చి చేరుతున్నాయి. కృష్ణా జిల్లాలో కీసర దగ్గర ఇసుక ఉన్నా, వారికి మున్నంగి దగ్గర కావటంతో వచ్చేస్తున్నారు. దీంతో స్థానికంగా ఉండే లారీలకు 50 మందికి స్లిప్‌లు ఇస్తుంటే, అటు కృష్ణా జిల్లా లారీలకూ మరో 50 ఇస్తున్నారు. దీంతో రద్దీ కూడా పెరిగిపోతోంది. గతంలో సబ్‌కలెక్టర్ ప్రఖర్ జైన్ రీచ్ దగ్గర పరిశీలించినప్పుడు స్థానిక లారీల యజమానులు కృష్ణా జిల్లా లారీల విషయం చెప్పటంతో వాటిని ప్రోత్సహించవద్దని ఆదేశాలిచ్చారు కూడా. అయితే అటు నుంచి వచ్చిన లారీలు స్థానిక లారీల కంటే మరో రూ.500 అదనంగా ఇస్తుండటంతో దళారులు, సిబ్బంది వారి కి అవకాశం ఇస్తున్నారు. పైగా వారు కృష్ణా జిల్లా నుంచి కాకుండా గుంటూరు జిల్లా నుంచే వచ్చామని చెప్పించిమరీ ఇసుక తీసుకెళుతున్నారు. దీంతో రద్దీ మరింత పెరిగిపోతోంది.

ఇదే పరిస్థితి గతంలో వైకుంఠపురం రీచ్ దగ్గర ఉంటే దానిని చాలావరకు సరిచేశారు. తాజాగా పెదకూరపాడు ఎమ్మెల్యేనే రంగంలోకి దిగి, ఇసుక విషయంలో ఎవరైనా దళారులు ఉంటే అరెస్ట్ చేయాలని పోలీసులను ఆదేశించిన పరిస్థితి ఉంది. దీంతో చాలావరకు ఇక్కడ రచ్చ సర్దుమణిగింది. అటు లింగాయపాలెంలోనూ వైసీపీ పాత నేతలు, ఎంపీ అనుచరులు మొదటి పది రోజుల్లో అడ్డదారుల్లో ఇసుక తరలించే ప్రయత్నం చేసినా, ప్రస్తుతం అక్కడ కూడా అంతా పగడ్బందీగానే సాగుతోందనేది లారీల యజమానులు, నిర్మాణదారుల మాట.

ఉచితంగా అందాల్సిన ఇసుకకు..

ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం తీసుకొస్తే, నామమాత్రపు కూలి రేట్లు మినహా రీచ్ దగ్గర పెద్దగా ఖర్చు పెట్టాల్సిన పనిలేదు. కానీ ఇక్కడ జరుగుతున్న లోపాలతో ఉచితం మాట అటుంచితే, అసలు చెల్లించాల్సిన ఛార్జీలకంటే మూడు నుంచి ఐదు రెట్లు అదనంగా చెల్లించుకోవలసిన దయనీయ పరిస్థితి. ఉదాహరణకు తెనాలికి చెందిన ఒకరు, నారాకోడూరు, సంగంజాగర్లమూడికి చెందిన మరో ఇద్దరు మూడు లారీలు తీసుకుని ఇసుక కోసం ఆదివారం మున్నంగి రీచ్‌కు వెళితే, వారికి 74,78,79 సీరియల్ నంబర్‌లిచ్చారు. ఆ రోజు లోడ్ కాకపోవటంతో సోమవారం తమ సీరియల్ వచ్చిందేమోనని చూసుకుంటే ఇంకా 22వ సీరియల్ నడుస్తున్నట్టు చూపించారు. వారికి అనుమానం వచ్చి సోమవారం మొత్తం లోడయిన వామనాలను లెక్కిస్తే లారీలు, ట్రాక్టర్లు మొత్తం 256 ఉన్నట్టు తేలింది. అయితే తర్వాత రోజు కూడా తమ సీరియల్ కాకపోవటం, మూడో రోజు ఏకంగా 112 నంబర్ కనిపించటంతో అదేమని అడిగితే మీకన్నా ముందు ఇచ్చిన సీరియల్ ఇంకా కాలేదని సిబ్బంది బుకాయించటం కొసమెరుపు. నాలుగు రోజులు గడిచినా వారి లారీలకు సీరియల్ మాత్రం అందలేదు. దీంతో రోజుకు డ్రైవర్‌కు రూ. వెయ్యి చొప్పున ఒక్కో లారీకి రూ. 4వేలు చెల్లించుకున్నారు. గురువారం ఎట్టకేలకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్ పర్యటన పుణ్యమా అని వారికి ఐదో రోజు లోడ్ లభించింది. లోడ్ కోసం రూ.5వేలు చెల్లిస్తే, డ్రైవర్ ఖర్చులు, కొనుగోలు కలిపి లారీకి రూ. 9 వేల ఖర్చు. ఇదికాక రవాణా ఛార్జీలు కూడా కలిపితే వారి ఇంటికి లారీ ఇసుక చేరటానికి రూ. 12వేలపైనే ఖర్చయింది. అంటే గతంలో ఇసుక కొనుగోలు సమయంలో చేసినంత ఖర్చే ఇప్పుడు చెయ్యాల్సిన పరిస్థితి. పోనీ ఇవన్నీ కాకుండా నల్ల బజార్‌లోనే చీటీలు కొనుక్కుని ఇసుక తీసుకువెళ్లినా లారీ ఇసుక రూ. 5వేలు, సీరియల్ చీటీ ఖరీదు రూ. 2,500, రవాణా ఛార్జీలు కలిపి రూ.10,500పైనే వినియోగదారునికి పడుతోంది. ఇంత భారం పడటానికి కారణం ఏమంటే లోపమంతా దళారులు, సిబ్బంది దగ్గరే. దీనిని పర్యవేక్షించాల్సిన అధికారులుకూడా పట్టించుకోకపోవటం, ఎవరైనా ప్రశ్నిస్తే, నేతల పేరుచెప్పి వారి సిఫార్సుల వల్ల తప్పటంలేదని సిబ్బంది తప్పించుకుంటున్న పరిస్థితులూ ఉన్నాయి.



మంత్రి మనోహర్ వస్తుండటంతో బండిపైనే కూర్చుని సీరియల్ నంబర్, బిల్లులు ఇస్తున్న చిత్రం



కరకట్టపై అడ్డదిడ్డంగా పెట్టిన నేతలు, అధికారుల సిఫార్సులున్న వారి లారీలు



నదిలో కనుచూపు మేరలో ఇసుక లేకుండా తవ్వేసినా, గాలు మార్గంలో బారులను తలపిస్తున్న ట్రాక్టర్‌లు

పింఛన్ల పండుగ

- ఉదయాన్నే ప్రారంభమైన పింఛన్ల అందజేత
- తొలి రోజే 99 శాతం పంపిణీ
- కర్లపాలెం మండలంలో పింఛన్ అందించిన కలెక్టర్
- ఉత్సాహంగా పంపిణీలో పాల్గొన్న టీడీపీ నేతలు



కూచిపూడిలో పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు



కర్లపాలెంలో వృద్ధురాలికి పెన్షన్‌లు అందజేస్తున్న కలెక్టర్ కె.వెంకటమురళి



చీరాలలో పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య



పెన్షన్ పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): వృద్ధులకు ఇక్కట్లు లేవు...బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు అంతకన్నా లేవు.. మొదటి తారీఖు రాగానే తెల్లవారకముందే సచివాలయ ఉద్యోగులు వృద్ధులకు ఇంటి దగ్గరే పింఛన్ అందించే కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. జిల్లా యంత్రాంగంతో పాటు ఎమ్మెల్యేలు, స్థానిక టీడీపీ నేతలు పింఛన్ల పంపిణీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పొద్దున్నే ప్రారంభమైన పంపిణీ రాత్రి సమయానికి 99 శాతం పూర్తవడంతో పింఛన్ లబ్ధిదారుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. కర్లపాలెం పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్‌లో ఉదయం 6 గంటలకే పింఛన్ పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ వెంకటమురళి లబ్ధిదారులకు పింఛన్ అందించారు. అప్పికట్ల గ్రామంతో పాటు బాపట్ల మున్సిపాలిటీ పరిధిలోని రైలుపేటలో జరిగిన పింఛన్ల పంపిణీలో జాయింట్ కలెక్టర్ బి. సుబ్బారావు పాల్గొన్నారు. పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, నక్కా ఆనంద్‌బాబు, ఎంఎం. కొండయ్య పాల్గొన్నారు. అద్దంకి, పర్చూరు నియోజక వర్గాల పరిధిలో స్థానిక టీడీపీ నేతలతో పాటు అధికారుల సారథ్యంలో పింఛన్ల పంపిణీ జరిగింది

తొలిరోజే 99 శాతం

పింఛన్ల ప్రారంభమైన గురువారమే 99 శాతం పూర్తయినట్లు అధికారులు తెలిపారు. 477 సచివాలయాల పరిధిలో 2,32,045 మంది లబ్దిదారులకు గాను రూ.96.57 కోట్లను పింఛన్ల రూపంలో లబ్దిదారులకు ప్రభుత్వం అందించింది. ఇంటింటి పింఛన్ల పంపిణీ విషయంలో పూర్తి సన్నద్ధతను ప్రభుత్వం రెండు రోజుల ముందు నుంచే చేపట్టడంతో గురువారం ఉదయం నుంచే సచివాలయ సిబ్బందితో పాటు మండల స్థాయి అధికారులంతా క్షేత్రస్థాయిలో పింఛన్ల పంపిణీలో పాల్గొనడంతో కార్యక్రమం సాఫీగా జరిగిపోయింది. ఏ ఒక్క లబ్ధిదారుడు తనకు పింఛన్ అంద లేదనే ఫిర్యాదు రావడానికి వీల్లేదని ప్రభుత్వం స్పష్టంగా చెప్పడంతో యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండి పంపిణీని ఒక్కరోజులోనే 99శాతం పూర్తి చేసింది


కుటుంబంలో ఒకరిలాగా..

పింఛన్ల పంపిణీలో పాల్గొన్న అధికారులుకానీ, ప్రజాప్రతినిధులు కానీ లబ్దిదారుల కుటుంబంలో ఒకరిలాగా వృద్దులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కర్లపాలెం పంచాయతీ పరిధిలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న కలెక్టర్ వెంకటమురళి లబ్ధిదారులతో మాట్లాడుతూ ఈ మొత్తాన్ని ఏఏ అవసరాలకు వినియోగిస్తున్నారంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ పింఛన్ అందడంలో ఏవైనా సమస్యలున్నాయా అని కూడా వృద్ధులను అడిగారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేం ద్రవర్మ వృద్ధుల కాళ్లకు నమస్కరించి మరీ పింఛన్ అందించారు. పూండ్ల గ్రామం, పిట్టలవానిపాలెం మండల పరిధిలోని ఖాజీపాలెం గ్రామంతో పాటు పలు చోట్ల పింఛన్ల పంపి ణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అనర్హులు చాలా మందికి పింఛన్ అందిం చారని, వాటిని ఏరివేయడానికి స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వేమూరు నియోజకవర్గ పరిధిలోని అమర్తలూరు మండలం కూచిపూడి గ్రామంతో పాటు వేమూరు మండల పరిధిలోని పెరవలిపాలెం గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు పాల్గొన్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం మొదటినెల రూ.7,000 ఇచ్చామని, ఈ నెల నుంచి రూ.4,000 పింఛన్ అంది స్తున్నామని ఆయన అన్నా రు. చీరాల పట్టణ పరిధిలో జరిగిన పింఛన్ పంపిణీ లో ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య పాల్గొన్నారు. రేపల్లె పట్టణ పరిధిలోని 15వ వార్డునందు జరిగిన పింఛన్ల పంపిణీలో మంత్రి అనగాని సోదరుడు శివప్రసాద్ పాల్గొన్నారు.



ప్రకాశం జిల్లా దోర్నాలలో పింఛన్ పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి రవి, ఎరిక్షన్‌బాబు

స్ట్రాంగ్ పాస్‌వర్డ్ ఓ ఆయుధం



ఎస్పీ తుషార్‌డూడీ

బాపట్ల, ఆగస్టు 1 : సైబర్ కేటుగాళ్ళ బారినపడకుండా మనల్ని కాపాడుకునే ఒకే ఒక ఆయుధం స్ట్రాంగ్ పాస్‌వర్డ్ అని ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. ఈ విషయమై గురువారం ఆయన మాట్లాడుతూ పాస్‌వర్డ్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. మనం ఇంటి నుంచి బయటకెళ్ళేటప్పుడు చాలా జాగ్రత్తగా ఇంటికి తాళం వేస్తాం ఒకటికి రెండుసార్లు పరిశీలించుకుంటాం. అలాగే సామాజిక మాద్యమాలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ఫోన్ పాస్‌వర్డ్‌ల విషయంలో కూడా చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్పీ తెలిపారు. తేలికైన పాస్‌వర్డ్‌లను పెట్టుకుంటే సైబర్ కేటుగాళ్ళ చేతికి తాళాలు మనమే ఇచ్చినట్లు అవుతుందన్నారు. గూగూల్, ఫేస్‌బుక్, జీమెయిల్, ఇన్‌స్ట్రాగ్రామ్, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ ఇలా అన్నిటికి సంబంధించిన పాస్‌వర్డ్‌లు గుర్తుంచుకోవటం చాలా కష్టమని భావించి అన్నిటికి ఒకటే పాస్‌వర్డ్ పెట్టుకుంటున్నారన్నారు. ఒకదాని పాస్‌వర్డ్ తెలిస్తే అన్ని ఖాతాల గుట్టు సైబర్ నేరగాళ్ళ చేతికి చిక్కుతుందన్నారు. కావున ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పుట్టిన తేది, పెళ్లి రోజు, పిల్లలు, భాగస్వామి పేర్లు వంటివి పాస్‌వర్డ్‌లు పెట్టుకోవద్దు అని ఆయన సూచించారు. వీటివల్ల సులభంగానే పాస్‌వర్డ్‌ను హ్యాక్ చేసే ప్రమాదం ఉందన్నారు. పాస్‌వర్డ్ కచ్చితంగా 8 అంకెలు కంటే తక్కువ ఉండకూడదన్నారు. అక్షరాలతోపాటు నెంబర్లు, గుర్తులను జతచేయాలన్నారు. అప్పుడు పాస్‌వర్డ్ బ్రేక్‌చేయటం హ్యాకర్‌కు కష్టమౌతుందన్నారు. ప్రతిమూడునెలలకు ఒకసారి పాస్‌వర్డ్ మార్చుకోవటం, రీసెట్ చేసే అలవాటును పెంచుకోవాలన్నారు. అన్ని పాస్‌వర్డ్‌లను వేర్వేరుగా ఉంచాలన్నారు. ఇతరులతో షేర్ చేసుకోరాదని చెప్పారు. పాస్‌వర్డ్‌ని గుర్తుంచుకోవటానికి పేపరుపై రాసి పర్సులో పెట్టుకోరాదన్నారు. సైబర్ క్రైమ్ భారినపడినవారు తక్షణమే హెల్ప్‌లైన్ నెంబరు 1930కి కాల్ చేయాలని ఎస్పీ తుషార్ డూడీ కోరారు.

RV INSTITUTE OF TECHNOLOGY
Formerly CHEBROLU ENGINEERING COLLEGE AUTONOMOUS
Approved by AICTE,New Delhi & Permanently Affiliated to JNTUK, Kakinada.
Chebrolu (P.O & Mandal),Guntur-522212 Ph.No: 9951222238,46,68 Email: rvitandhra@gmail.com Website: www.rvit.edu.in

Admission for B-Category Seats

Applications are invited from the eligible students for 30% of Category-B Seats for admissions to UG Courses for the Academic Year 2024-25.

B.Tech	CSE	CSM	CSD	ECE	EEE	EVT
30% of B-Category Seats	108	54	54	18	9	18

Applications forms can be collected from the College Office on all working days or can apply through College website www.rvit.edu.in. The last date for submission of filled in application forms along with copies of relevant certificates at the College Office on or before 05-08-2024 (Monday) before 5.00 pm. Selection of candidates will be as per APSCHE guidelines.
Sd/- PRINCIPAL


studio green
STUDIO GREEN FILMS (P) LTD.
BESTEST ENTERTAINMENT
SINGLE SCREENS RS.99/-
@ THE BESTEST PRICE
MULTIPLEXES RS.125/-
K.E.GNANAVELRAJA & AADHANA GNANAVELRAJA
ALLU SIRISH'S
బడ్డీ
SAM ANTON
PRODUCED BY
KE GNANAVELRAJA
AADHANA GNANAVELRAJA
FROM TODAY
NETFLIX


TRISHA PRESENTS
నేడే బ్రహ్మాండమైన విడుదల
తిరగబడరసామి...
ADITYA MUSIC


VIJAYA BHASKAR KRAFT
A VIJAYA BHASKAR FILM
నేడే విడుదల
SREE KAMAL
TANVI AKAANKSHA
ఉషాపరిణయం
Love is Beautiful..!
WRITTEN, PRODUCED & DIRECTED BY
VIJAYA BHASKAR K
DOP SATISH MUTYALA
MUSIC RR DHRUVAN


SRI NEELAKANTA MAHADEVA ENTERTAINMENTS LLP
PVR INOX PICTURES RELEASE
నేడే విడుదల
Average Student నాని
IN THEATRES 2 AUGUST


IN CINEMAS AUG 2nd
SVC RELEASE
అలనాటి రామచంద్రుడు
నేడే విడుదల


INFINITI FILM VENTURES
sree siri sai CINEMAS
IN THEATRES AUGUST 9TH
VIJAY ANTONY
తుఫాన్
S.D.VIJAY MILTON
SCRIPT | DOP | DIRECTION SD VIJAY MILTON
PRODUCED BY
KAMAL BOHRA | D. LALITHAA | B.PRADEEP | PANKAJ BOHRA


M3 MEDIA
MAHARSHI KONDLA PRESENTS
SINGLE SCREENS RS 99
MULTIPLEXES RS 112
You Are TRAPPED
VARUN SANDESH
ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 2న విడుదల
విరాజి
నేడే విడుదల
PRODUCER MAHENDRA NATH KONDLA
DIRECTOR ADHYANTH HARSHA
MUSIC ON SABARI MUSIC


MEGA BLOCKBUSTER
2ND WEEK
KALANITHI MARAN PRESENTS
DHANUSH
రాయన్
WRITTEN AND DIRECTED BY DHANUSH
AN A R RAHMAN MUSICAL
IN CINEMAS NOW



పెరవలిపాలెం గ్రామంలో వృద్ధునికి పెన్షన్ అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నాం

● వేమూరు ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, ఆగస్టు1: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం వారి విశ్వాసాన్ని పొందుతోందని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు తెలిపారు. గురువారం ఆయన పెరవలిపాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని వికలాంగులు, వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ గ్రామ శ్రేణులు ఏర్పాటు చేసిన వేదిక వద్ద సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆనందబాబు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విషయంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. 2019లో జగన్ రూ.3వేలు పెన్షన్ ఇస్తానని ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ పెంచిన పింఛన్లను ప్రతి నెలా మొదటి రోజునే లబ్ధిదారులకు స్వయంగా అందజేస్తున్నాని తెలిపారు. జగన్ పాలనలో జరిగిన అరాచకాలు, దోపిడీలపై విచారణ జరిపి రాష్ట్ర స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతోందని, అలాగే ప్రతి గ్రామస్థాయిలోనూ జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. పారదర్శకతతో పాలన కొనసాగించేందుకు ప్రజల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తున్నామని తెలిపారు. చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అదే బాటలో నడుస్తున్నారని ఒకే మాట, ఒకే బాటగా ప్రతి విషయాన్ని చర్చించుకుని ముందుకు సాగుతున్నారని కొనియాడారు. జగన్ అనే భూతాన్ని తరిమికొట్టి ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి స్వాగతం పలికిన ప్రజలకు అంతా మేలు జరుగుతుందని భరోసానిచ్చారు. రాష్ట్రాన్ని పునఃనిర్మించాల్సిన అవసరం ఉందని, ఆ ప్రక్రియలో భాగంగా పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విధంగా 164 సీట్లను కూటమి ప్రభుత్వానికి అందించిన ప్రజలకు కృతజ్ఞతాభావంగా బాధ్యతగా ప్రతి ఒక్కరం వ్యవహరిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ హనీఫ్, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, ఎస్సీ సెల్ నాయకులు దొప్పలపూడి సుధాకర్, మాజీ సర్పంచ్ సాంబశివరావు, కుచ్చెళ్ళపాడు, చావలి సర్పంచ్‌లు గాజుల వెంకట సుబ్బయ్య, విష్ణుమొలకల శ్రీనివాసరావు, బండారు సూరిబాబు, టీడీపీ లీగల్ సెల్ నాయకులు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పురపరిపాలన శాఖ, వినుకొండ పురపాలక సంఘం

NIT.No.1275/2015/ఇ1 తేది. 01.08.2024.

"ఇ-ప్రొక్యూర్‌మెంట్" షార్టు టెండరు నోటీసు

(1) పని పేరు : వినుకొండ పురపాలక సంఘంనకు సంబంధించి 2 నెం.ల పనులకు సంబంధించి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు పిలువబడుచున్నవి. (2) 2నెం.ల పనులకు సంబంధించి టెండర్లు స్వీకరణకు చివరి తేదీ / సమయం. 16.08.2024, సాయంత్రం 4.00 గం వరకు (3) సంబంధిత మునిసిపల్ కమీషనరు పేరు : శ్రీమతి టి.యల్.పి.యస్.యస్. క్రిష్ణవేణి, కమీషనరు, వినుకొండ పురపాలక సంఘము, ఫోన్ నెం. 08646-273656, మున్సిపల్ ఇంజనీరు, వారి సెల్ నెం. 9704222504 తదుపరి వివరములను : http://tender.apeprocurement.gov.in వద్ద ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.

సం/- కమీషనరు,
వినుకొండ పురపాలక సంఘం.

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

→ మంగళగిరి పరిసర ప్రాంతాలలో ప్రముఖ పురుగు మందు కంపెనీలో పని చేయుటకు యువకులు కావలెను. Q: డిగ్రీ, జీతం : 15000, TA+DA_3000, (టూ వీలర్ కావలెను). సంప్ర॥ 81850 46367.
AJG-191630

→ ఉమ్మడి ప్రకాశం జిల్లా మార్టూరు (మం) బొబ్బేపల్లి (గ్రా)లో ఇంటి వద్ద సహాయకురాలుగా ఉండుటకు చదువుకున్న హిందూ యువతి కావలెను. అర్హతను బట్టి జీతం 10,000 నుండి 12,000 వరకు ఉండును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 72931 99999.
AJG-191780

→ నల్లపాడులోని డాక్యుమెంట్ రైటర్ గారి ఆఫీసులో పని చేయుటకు తెలుగు ఇంగ్లీషు DTP ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, సంప్ర॥ 9440260482.
AJG-191770

→ ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో ASO/ Consultant గా పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, 10th పాసైన 30 సం.ల నుండి 68 సం.ల వయస్సు కలిగిన గృహిణులు, రిటైర్డ్ అయిన అభ్యర్థులు కావలెను. ఫోన్ నెం: 98486 47051, 90591 50774.
AJG-191764

→ ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / వర్కులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 20k. Phone : 8977639662 / 8977639663
AJH-4211

రియల్ ఎస్టేట్

→ గుంటూరు జిల్లాలో శ్రీభ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర॥ 9848986831.
SJAA-148

అద్దెకు

→ గుంటూరు, శంకర్ విలాస్ ఎదురు, రఘుమాన్షన్ కమర్షియల్ కాంప్లెక్స్ నందు 2వ ఫ్లోర్‌లో 480 Sft, 240 Sft గల స్పేస్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ఫోన్ : 98485 23850,94942 56409
AJG-191721


గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

→ బంగారము బ్యాంకులలో, ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్ సంప్ర : 88024 89999
AJB-194790

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్ - 97036 18725
గుంటూరు 2 టౌన్ - 99854 01056
తెనాలి - 99854 11202
నరసరావుపేట - 99854 11206
బాపట్ల - 99663 35084
పిడుగురాళ్ళ - 93909 05725
మంగళగిరి - 93986 73618
అమరావతి - 95027 86195
పొన్నూరు - 97042 99094
రేపల్లె - 99854 12254
చిలకలూరిపేట - 99639 84109
వినుకొండ - 99662 50266
మాచర్ల - 88861 19952
సత్తెనపల్లి - 91103 23914
ప్రత్తిపాడు - 63004 34285

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

ఆహా.. ఒకటో తారీఖు

● శాశ్వత, కాంట్రాక్టు ఉద్యోగుల ఖాతాల్లో జమైన జీతాలు
● ఐదేళ్ల తర్వాత ప్రభుత్వ సిబ్బంది కళ్ళలో ఆనందం

మొన్నటి వరకు అమ్మో.. ఒకటో తారీఖు అనుకున్న ప్రభుత్వ ఉద్యోగులు.. ఇప్పుడు ఆహా.. ఒకటో తారీఖు అంటున్నారు. ఐదేళ్ళ తర్వాత నెల మొదటి రోజు జీతం అందుకోవడం ఆనందాన్ని కలిగిస్తుందని అంటున్నారు. చంద్రబాబు నాయుడు పుణ్యమాని ఇప్పుడు ఇంటి అద్దె.. కరెంటు బిల్లు..పిల్లలు ఫీజులు.. నిత్యావసరాలకు దిగులుచెందే పనిలేదని చెబుతున్నారు.



గుంటూరుసిటీ, ఆగస్టు 1: ఉమ్మడి గుంటూరుజిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులకు గురువారం ఉదయం 9 గంటల నుంచే జీతాలు పడటం ప్రారంభం అయ్యాయి. మధ్యాహ్నం నుంచి వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా జీతాలు జమ అయ్యాయి.2014 నుండి 2019 వరకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఇదేవిధంగా నెల 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు అందుకున్నారు. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఏ నాడు ఒకటో తారీఖు జీతాలు ఇచ్చిన దాఖలాలు లేవు. ఉపాధ్యాయుల పరిస్థితి అయితే మరీ దారుణం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తున్నారన్న భావనతో ఉపాధ్యాయులకు ప్రతి నెల 15వ తారీఖు తర్వాత జగన్ ప్రభుత్వం జీతాలువేయటం జరిగింది. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆ ప్రభుత్వంలో కన్నీళ్లురాలని రోజు లేదు. కాంట్రాక్టు ఉద్యోగులకు నెలాఖరుకు జీతాలు ఇవ్వగా, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలకు ఒకసారి చెల్లిస్తూ వచ్చారు. చిన్నాచితక ఉద్యోగులు సరిగ్గా జీతాలు రాకపోవడంతో అవసరాలు తీర్చుకొనేందుకు వడ్డీ వ్యాపా రులను ఆశ్రయించి అప్పులపాలైన ఘటనలు అనేకం వెలుగు చూశాయి.

రోజులు మారిపోయాయి...

ఎట్టకేలకు ప్రభుత్వం లోని అన్ని స్థాయిలు, విభాగాలకు చెందిన కష్టాలు ఈడేరాయి. ప్రతినెల మొదటి రోజునే జీతాలు చెల్లిస్తామని చంద్రబాబు నాయుడు చెప్పిన మాటలు నెరవేరడం తో నెలవారీ బాధలకు కాలం చెల్లింది.ఆగస్టు నెల ఒకటో తేదీన చేతికి జీతాలు రావటం సంతోషంగా ఉందని రెగ్యులర్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చెబుతున్నారు. ఇంక నిచ్చింతగా ఉండొచ్చన్న భావన వారిలో వ్యక్తం అవుతోంది.

జిల్లాలో అందరికీ జీతాలు పడ్డాయి
బీ. రాజగోపాలరావు, జిల్లా ఖజానా అధికారి



గుంటూరు జిల్లాలో సుమారు 22 వేల మంది రెగ్యులర్, 11 వేల మంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు వున్నారు. దరిదాపుగా అందరికీ జీతాలు జమయ్యాయి. పెన్షనర్లకు కూడా జమ అవుతున్నాయి. ఒకటో తేది ఉదయం నుంచే చెల్లింపులు ఆరంభం అయ్యాయి. సీఎఫ్ఎంఎస్ చక్కగా పనిచేస్తుంది. ఏవిధమైన సమస్యలు లేవు. ప్రభుత్వ ఖజానాలో ఫండ్స్ ఉన్నట్లు సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేసిన బిల్లుల ఆధారంగా అర్థం అవుతోంది. ఫండ్స్ వున్నప్పుడు క్లియరెన్స్ చకచక జరుగు తుంది. చాలామంది ఉద్యోగులు నన్ను వ్యక్తిగతంగా కలిసి కృతజ్ఞతలు చెబుతున్నారు. కృతజ్ఞతలు చెప్పాలిసింది నాకు కాదు ప్రభుత్వానికి.

ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఉద్యోగులను మరవలేదు
- మలినేని భానుమూర్తి, తెలుగునాడు మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



కూటమి ప్రభుత్వం వాస్తవానికి ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటుంది. వాటేటితో పని లేకుండా సీఎం చంద్రబాబు ఉద్యోగుల విషయంలో చాలా ఉదారంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నో రోజుల తర్వాత ప్రభుత్వ ఉద్యోగులు నెల మొదటి రోజే జీతాలు తీసుకుంటున్నారు. ఇది ఉద్యోగుల్లో ఎంతో ఆనందం కలిగిస్తుంది. ఇది ఉద్యోగుల అనుకూల ప్రభుత్వం అనటానికి ఇదే నిదర్శనం.

నీటి సరఫరా కొనసాగింపు

అన్నదాలకు తీపి కబురు
రెండు రోజుల్లో అధికారిక ప్రకటన
సాగర్‌కు జలకళ.. 3.69 లక్షల కూసెక్కుల వరద



కుడి కాలువకు నీటి సరఫరా

నరసరావుపేట (ఆంధ్రజ్యోతి) : నాగార్జున సాగర్ జలాశయం జలకళ సంతరించుకుంది. వరదనీరు పోటెత్తుంతోంది. రోజు రోజుకు నీటినిల్వలు గణనీయంగా పెరుగుతున్నాయి. కుడికాలువ అయకట్టులో సాగు, తాగునీటి కష్టాలు తీరనున్నాయి. భారీగా వరద వస్తున్న ఈ నేపథ్యంలో ప్రభుత్వం కుడి కాలువకు సాగు నీరు సరఫరా చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం కుడి కాలువకు తాగు నీటి అవసరాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. నీటిసరఫరాను కొనసాగించనున్నట్లు జలవనరులశాఖ అధికారులు తెలిపారు. సాగునీటి సరఫరాపై రెండురోజుల్లో ప్రభుత్వం అధికారికంగా ప్రకటించనుంది. ఇప్పటికే కేఆర్ఎంబీకి జలవనరులశాఖ సాగునీటి సర ఫరా అనుమతికి లేఖపంపింది. సాగునీటి సరఫరాను కొనసాగిస్తుండటంతో అన్నదాతలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

గత ఏడాది సాగు నీరు లేక అయకట్టులో పంటలు సాగు కాగ బీళ్లుగా మారడంతో అన్నదాతలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారు. సాగర్ జలాశయం వారంలో నిండనుండటంతో అయకట్టులో వరి సాగు పూర్తి స్థాయిలో కానున్నది. రైతులు వరి విత్తనాలు సిద్ధం చేసుకున్నారు. వరి నారు మళ్ల పోసేందుకు పొలాలను సిద్ధం చేస్తున్నారు. ఈ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ ఉప్పొంగుతోంది. శ్రీశైలం జలాశయంలోకి గురువారం 3,09,600 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీశైలం గేట్లు తెరచి సాగర్‌కు 4,43,502 కూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయంకు 3,69,866 కూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. గత మూడు రోజుల్లో 47.17 టీఎంసీల నీటి నిల్వ పెరిగింది. సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా సాయంత్రంకు 537.40 అడుగులకు చేరింది. 312.50 టీఎంసీలకు గాను 182.95 టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. ఇంకా 129.55 టీఎంసీల నీరు వస్తు సాగర్ నిండుతుంది. కుడి కాలువకు 4,152 కూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. అల్మట్టి, నారాయణపూర్, జూరాల, తుంగభద్ర జలాశయాలను నుంచి భారీగా వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నారు దాదాపు 5 లక్షల కూసెక్కుల నీరు శ్రీశైలం జలాశయంకు రెండు రోజుల్లో రానుంది. ఇంకా 14 లక్షల కూస్కెల నీరు వస్తే సాగర్ జలాశయం నిండుతుంది. అయితే ఇంతకు మించి నీరువచ్చి చేరితే సాగర్ నుంచి దిగువకు నీరు విడుదల అవకాశం ఉంది.

కుడి కాలువ ఆయకట్టు వివరాలు ఇలా..

జిల్లా	ఆయకట్టు(ఎకరాల్లో)
పల్నాడు	5,71,695
గుంటూరు	95,851
బాపట్ల	1,88,459
ప్రకాశం	2,60,618
మొత్తం	11,16,623

నీటి నిల్వ పెరుగుదల తేదీల వారీగా

తేదీ	టీఎంసీలు
జూలై 27	129.98
28	134.06
29	135.78
30	152.58
31	169.31
ఆగస్టు 1	182.95

డీసీసీబీలో రూ. కోట్లు కొల్లగొట్టారు

● వైసీపీ హయాంలో అడ్డగోలుగా అక్రమాలు
● నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలతో రుణాలు
● అక్రమార్కులతో అధికారులూ కుమ్మక్కైనట్లు ఆరోపణలు..
● లేమల్లెపాడు వాసికి నోటీసులతో తాజా స్కాం

గుంటూరు, ఆగస్టు1: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ)లో అక్రమ రుణాల వ్యవహారాలు ఒక్కొక్కటికి వెలుగులోకి వస్తోన్నాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పెద్దల అండతో కొందరు అధికారులూ కుమ్మక్కై నిబంధనలకు పాతరేసి రుణాలిచ్చి కోట్లు కొల్లగొట్టినట్లు ఆరోప ణలు వెల్లువెత్తుతోన్నాయి.

డీసీసీబీ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో నకిలీ పాసు పుస్తకాలతో రూ.కోట్లను కొల్లగొట్టారు. అంతేగాక పల్నాడు జిల్లాలో కోల్డ్ స్టోరేజ్‌లలో ఉన్న సరుకు చూపించి రైతుల పేరుతో దాని యజమాని రూ. 5 కోట్లు నొక్కేశారు. ఇందులో వైసీపీ పెద్దల పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డీసీసీబీ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలు , ఆధార్ కార్డులు పెట్టి పెద్ద ఎత్తున రుణాలు పొందారు. సామాన్య కూలీల పేర్లతో సొసైటీల్లో భారీగా రుణాలు పొందారు. ఇందులో అధికారులు, అప్పట్లో వైసీపీ నేతలు కుమ్మక్కై ఈ వ్యవహారం నడిపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.


తాజాగా వట్టిచెరుకూరు మండలం లేమల్లెపాడుకు చెందిన సిద్ధార్థకు నల్లపాడులోని డీసీసీ బ్యాంకు నుంచి రూ.10 లక్షలు రుణం తీసుకున్నట్లు, వారం రోజుల్లోగా చెల్లించాలంటూ నోటీసులు అందటంతో అతను ఖంగుతిన్నాడు. వాస్తవానికి అతనికి బ్యాంకుతో ఎటువంటి సంబంధం లేదు. కానీ అతనికి నోటీసులు అందటంతో సిద్ధార్థ నల్లపాడు బ్యాంకు అధికారులను నిలదీయటంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సిద్ధార్థ పేరుతో కోల్డ్ స్టోరేజ్‌లో మిర్చి ఉందని, దానిపై రుణం ఇచ్చినట్లు రికార్డులు సృష్టించినట్లు వ్యవహారం బయటపడింది. దాంతో సిద్ధార్థ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. అసలు విషయం బయటకు పొక్కటంతో బ్యాంక్ అధికారులు హుటాహుటిన ఆ రుణం తీసుకున్న వారి వద్ద నుంచి నగదు బ్యాంకుకు జమ చేయించినట్లు సమాచారం. అయితే ఇలాంటివి అనేకం జరిగాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఒక్క బ్రాంచ్ నుంచే అనేక మందికి నోటీసులు వెళ్ళాయని, తాము రుణం తీసుకోలేదంటూ బ్యాంకుకు వస్తున్నట్లు సమాచారం.

డ్వాక్రా రుణాల్లోనూ అక్రమాలు ?

డీసీసీబీలో వ్యక్తిగతరుణాలే కాకుండా డ్వాక్రా రుణాల్లో కూడా పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర బ్యాంక్ లో జరిగిన మోసాలపై విచారణ జరపించాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వం డ్వాక్రా మహిళల రుణాలను కూడా జిడిసిసిబి నుండి ఇవ్వొచ్చని చెప్పడంతో అనేక డ్వాక్రా సంఘాలు తమ రుణాలను జిడిసిసిబి కి మార్చుకున్నాయి. వీటితో పాటు ప్రాథమిక సహకార సంఘాల్లో కూడా బినామీ పేర్లతో రుణాలు పొందినట్లు వాటిపై విచారణ జరిపించాలని అప్పటి టిడిపి నేతలు పెద్ద ఎత్తున డిమాండ్ చేశారు. బ్యాంక్ కొత్త ఛైర్మన్ వచ్చేలోపే గత ప్రభుత్వం హయంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

విచారణకు మోకాలడ్డిన వైసీపీ కీలక నేత

నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలతో రుణాలు పొందిన వ్యవహారంపై సొసైటీ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా పోలీసుల విచారణ దశలో వైసీపీ కీలక నేత రంగంలోకి దిగారు. మొత్తం వ్యవహారం బయటపడితే అసలు సూత్రధారులు, పాత్రదారులు బయటపడే అవకాశం ఉండటంతో సదరు కీలక నేత అడ్డుకునే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని

సాగర్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, ఆగస్టు 1: నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం గురువారం నాటికి 537.40 అడుగులు ఉంది. ఇది 182.95 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 900 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా 4152 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 22,592 క్యూసెక్కులు, మొత్తం అవుట్ ఫ్లో వాటర్‌గా 27,644 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 3,69,866 క్యూసెక్కులువచ్చి చేరుతోంది.

పథకాలకు త్యాగమూర్తుల పేర్లు

● గురజాల ఎమ్మెల్యే యరపతినేని

పొందుగుల (దాచేపల్లి), ఆగస్టు 1: అభివృద్ధి, సంక్షేమ పథకాలకు త్యాగమూర్తులు పేర్లు పెట్టుకున్నామని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలియజేశారు. గురువారం దాచేపల్లి మండలం పొందుగుల గ్రామంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే యరపతినేని, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తితో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ పిడుగురాళ్ల సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆసుపత్రిగా, అద్దంకి - నార్కెట్‌పల్లి రాష్ట్ర రహదారికి పల్నాడు ప్రాంత వాసి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు కన్నెగంటి హనుమంతు పేర్లు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. గత నాలుగేళ్లుగా వైసీపీ పాలనలో అక్రమ కేసులు, ఆస్తులు విధ్వంసం, హత్యారాజకీయాలు మాత్రమే సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం అందుకు భిన్నంగా సంక్షేమం, అభివృద్ధి అజెండాతో ముందుకు సాగుతోందన్నారు. ఈ క్రమంలో గురజాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామన్నారు. జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు విజన్ కలిగిన నేత అని, ఆయన పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గురజాల నియోజకవర్గ పరిశీలకుడు కళ్లం రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ టీడీపీ పాలనలో రాష్ట్రం తిరిగి అభివృద్ధిని పుంజుకుంటుందని స్పష్టం చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	101, 109,120
చికెన్ విత్ స్కిన్	194.00
చికెన్ స్కిన్ లెస్	204.00

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

● జడ్పీ చైర్ పర్సన్ కత్తెర దంపతులు



గుంటూరుసిటీ, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ గురువారం తెలిపారు. ఎస్సీలలోని అన్ని కులాలకు ఈ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. 30ఏళ్ల సుదీర్ఘ పోరాటం ద్వారా వర్గీకరణను సాధించుకోవడం అభినందనీయమని అన్నారు. వర్గీకరణకు సాధనకు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,అదే విధంగా వర్గీకరణకు మొదటినుంచి మద్దతు తెలిపిన సీఎం చంద్రబాబు నాయుడుకు ఆయా వర్గాలు రుణపడి ఉన్నాయన్నారు. పోరాటాన్ని తన భుజస్కంధాలపై వేసుకుని అలుపెరగని పోరాటం చేసి విజయం సాధించిన మందకృష్ణ మాదిగకు అభినందనలు తెలియజేశారు.

వర్గీకరణకు మద్దతు పలికింది చంద్రబాబే

● ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



ప్రత్తిపాడు, ఆగస్టు 1: దేశంలో మొట్ట మొదటి సారి ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపింది చంద్రబాబు నాయుడే అని, వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. ప్రత్తిపాడు మండలం చినకోండ్రుపాడులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... వర్గీకరణ వ్యవహారం ఆయా రాష్ట్రాలకే ఇవ్వడం సుభ పరిణామమన్నారు. సుప్రీం కోర్టు తీర్పుకి కట్టుబడి, ఏ వర్గానికి అన్యాయం జరగకుండా, అందరికి సమ న్యాయం చేస్తామన్నారు. దళితుల మధ్య ఆర్థిక అసమానతలను తొలగించడానికి జీవో 25ను చంద్రబాబు తీసుకువచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

ఎస్సీ వర్గీకరణకు చంద్రబాబు సానుకూలం

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి



తాడికొండ, ఆగస్టు1: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు సీఎం నారా చంద్రబాబునాయుడు ఎప్పుడూ సానుకూలంగానే వ్యవహించారని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి తెలిపారు.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుపై మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి స్పందించారు. సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల చిరకాల పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. సామాజిక న్యాయం పాటించే పేటెంట్ హక్కు టీడీపీదేనని మరోసారి స్పష్టమైందన్నారు. కులాల మధ్య జగన్ చిచ్చు పెట్టి చలికాచుకు న్నారన్నారు. మాదిగలకు కేవలం తన ఓటు బ్యాంకుగానే జగన్ చూశార తప్ప ఏనాడు వర్గీకరణపై మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వం ఎస్సీల అభ్యున్నతికి కట్టుబడి ఉందన్నారు.

ఎన్ఐ వర్కులు కారణంగా 14 రైళ్ల రద్దు

● ఎనిమిది రైళ్ల దారి మళ్లింపు ● డీఆర్ఎం రామకృష్ణ వెల్లడి

గుంటూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా గుంటూరు మీదగా ప్రయాణించే 11 రైళ్లని దాదాపుగా వారం పాటు రద్దు చేస్తున్నట్లు డీఆర్ఎం ఎం రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4 నుంచి 11వ తేదీ వరకు నెంబరు. 07781 విజయవాడ - మాచర్ల, ఈ నెల 5 నుంచి 12వ తేదీ వరకు నెంబరు. 07782 మాచర్ల - విజయవాడ ప్యాసింజర్ రైళ్లు రద్దు చేశామన్నారు. ఈ నెల 5 నుంచి 10వ తేదీ వరకు నెంబరు 07464 విజయవాడ - గుంటూరు, నెంబరు. 07465 గుంటూరు - విజయవాడ రైళ్లు రద్దు చేసినట్లు తెలిపారు. ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు నెంబరు 07281 నరసపూర్ - గుంటూరు, ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు నెంబరు. 07281 నరసపూర్ - గుంటూరు, నెంబరు. 07785 రేపల్లె - గుంటూరు, నెంబరు. 07976 గుంటూరు - విజయవాడ, ఈ నెల 5 నుంచి 10వ తేదీ వరకు నెంబరు. 17201 గుంటూరు - సికింద్రాబాద్, ఎంబరు. 17202 సికింద్రాబాద్ - గుంటూరు గోల్కొండ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు నెంబరు. 17329 హుబ్లీ - విజయవాడ, ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు నెంబరు. 17330 విజయవాడ - హుబ్లీ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశామన్నారు. ఈ నెల 5, 7, 8, 9, 10 తేదీల్లో నెంబరు. 12077 చెన్నై సెంట్రల్ - విజయవాడ జనశతాబ్ది, నెంబరు. 12078 విజయవాడ - చెన్నై సెంట్రల్ జనశతాబ్ధి ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశామని తెలిపారు.

కాగా నెంబరు. 12760 హైదరాబాద్ - తాంబరం ఎక్స్‌ప్రెస్, నెంబరు. 12759 తాంబరం - హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 2 నుంచి 10వ తేదీ వరకు నల్గొండ, గుంటూరు మీదగా దారి మళ్లించడం జరుగుతుందన్నారు. నెంబరు. 12764 సికింద్రాబాద్ - తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 2, 4, 5, 6, 8, 9 తేదీల్లో నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, గుంటూరు మీదగా దారి మళ్లిస్తామన్నారు. నెంబరు. 12710 సికింద్రాబాద్ - గూడూరు ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 2 నుంచి 10వ తేదీ వరకు మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు మీదగా దారి మళ్లిస్తాం. నెంబరు. 17406 అదిలాబాద్ - తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 2 నుంచి 10వ తేదీ వరకు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు మీదగాదారి మళ్లించి నడుపుతామన్నారు. నెంబరు. 12763 తిరుపతి - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 3, 5, 6, 7, 9, 10 తేదీల్లో గుంటూరు, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ మీదగా దారి మళ్లిస్తామన్నారు. నెంబరు. 12709 గూడూరు - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకు గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ మీదగా నడుపుతామన్నారు. నెంబరు. 17405 తిరుపతి - అదిలాబాద్ కృష్ణ ఎక్స్‌ప్రెస్‌ని ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకు గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ మీదగా దారి మళ్లిస్తామన్నారు.

అరాచక శక్తులను అణచివేస్తాం

● కూటమి నేతలు సంయమనంతో వ్యవహరించాలి
● మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్ / రెంటచింతల, ఆగస్టు 1: వైసీపీ అరాచక శక్తులు రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగించాలని కుట్రలు పనుతున్నాతున్నారని, ఉక్కుపాదంతో వారిని అణిచివేస్తామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలో గురువారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 36 హత్యలు జరిగాయని వైసీపీ నేతలు ఢిల్లీకెళ్లి రాద్ధాంతం చేయటం సిగ్గుచేటన్నారు. వైసీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులు జరిగినప్పుడు, ఆస్తులు లాక్కొని పోలీసులు దౌర్జన్యం చేసినప్పుడు, హత్యలు, అత్యాచారాలు జరిగినప్పుడు అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఎవరినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆద్యుడని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కొనియాడారు.

రెంటచింతల, పాలువాయిగేట్ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి స్థానిక నేత నంబూరి శేషగిరిరావుని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డికి కర్రు కాల్చి వాతలు పెట్టినా ఇంకా బుద్ధిరాలేదన్నారు. వ్యక్తిగత కలహాల జరిగిన హత్యలను టీడీపీపై మోపిన వైసీపీ నేతలు రాజకీయంగా మరింత దిగజారిపోయారన్నారు. వైసీపీ హయాంలో విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలు, హింస, దౌర్జన్యాలు రాజ్యమేలాయని, వాటన్నింటిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

40,795 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 41,894 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 40,795 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకా యార్డు ఆవరణలో 20,905 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు తెలిపారు. వివిధ రకాల మిరప కాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	8000	17000	334	9000	16500
నెంబరు. 5	9500	14000	నెంబరు. 5	9700	15000
273	9000	12000	273	11500	14000
341	9000	17000	341	10000	14300
4884	12500	12500	4884	11500	16000
సూపర్ 10	13500	13500	సూపర్ 10	–	–
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	7500	18700	తేజ	8500	18500
బ్యాడిగి	8000	14500	బ్యాడిగి	9000	13500
దేవనూరు డీలక్స్	11500	12000	దేవనూరు డీలక్స్	10500	15000
తెల్లకాయలు	4000	12000	తెల్లకాయలు	5000	11500

జిల్లాలో 2 లక్షాల 32 వేల 45 మందికి పెన్షన్‌లు పంపిణీ

● ఉదయం 6 గంటలకే కర్లపాలెంలో పెన్షన్లు పంపిణీ చేసిన కలెక్టర్

కర్లపాలెం, ఆగస్టు 1 : జిల్లాలో 2 లక్షల 32 వేల 45మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.96 కోట్ల 56 లక్షలు 98వేల నగదును రాష్ట్రప్రభుత్వం ఖర్చుపెడుతుందని కలెక్టర్ కె.వెంకటమురళీ అన్నారు. కర్లపాలెం పంచాయతీలోని ఇంది రానగర్‌లో పెన్షన్‌దారులకు ఆగస్టు 1న ఉదయం 6 గంటలకే కలెక్టర్ జె.వెంకటమురళి లబ్ధిదారులకు గురువారం పెన్షన్‌లు అందజేశారు. బి.మార్తమ్మ ఇంటివద్ద కెళ్ళి పెన్షన్‌లను అందజేశారు. అనంతరం షేక్ అత్తారున్నీసా, తిన్నలూరి సత్యనారాయణలకు పెన్షన్‌లను అందజేశారు. వారి యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ నగదును ఏయే అవసరాలకు వినియోగిస్తున్నారంటూ పెన్షన్‌దారులు నుంచి కలెక్టర్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. కుటుంబ అవసరాల కోసం వినియోగించుకోవాలని పెన్షన్‌దారులకు కలెక్టర్ సూచించారు. దుర్వ్యసనాలు ఉన్న కుటుంబ సభ్యులకు పెన్షన్ నగదు ఇవ్వ వద్దు అని లబ్ధిదారులకు సూచించారు.

కర్లపాలెం పంచాయతీ పారిశుధ్యంపై కలెక్టర్ ఆగ్రహం

కర్లపాలెం పంచాయతీ పరిధిలో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, ఈగలు, దోమలు ముసురుతున్నాయని, పంచాయతీ అధికారులు ఏమిచేస్తున్నారని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం వీడి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీ బుచ్చిరెడ్డి, బాపట్ల ఆర్డీవో గంధం రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో నేతాజి, తహసీల్దార్ ఎస్.వెంకటరత్నం, డీఎల్‌పీవో శరత్‌బాబు, పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఉన్న పెన్షన్లు త్వరలో తొలగింపు : వేగేశన

బాపట్ల రూరల్, ఆగస్టు 1 : గత ప్రభుత్వంలో అక్రమంగా, అన్యాయంగా దొంగ పెన్షన్‌లను సృష్టించుకొని తీసుకుంటున్న వారిని స్పెషల్ డ్రైవ్ ద్వారా గుర్తించి తొలిగించటం జరుగుతుందని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. గతంలో మత్స్యకారుల కార్డులను సృష్టించుకొని వేరే కులం వారు కూడా దొంగతనంగా పెన్షన్‌లను తీసుకోవటం జరిగిందన్నారు. నిజమైన పెన్షన్ దారులకు జీవితాంతం పెన్షన్ అందించాలంటే ఇటువంటి దొంగ పెన్షన్‌లను గుర్తించి తొలిగించటంతోనే సాధ్యమౌతుందని తెలిపారు.

ప్రత్యేక కౌంటర్‌ల ద్వారా తగ్గింపు ధరకు బియ్యం, కందిపప్పు : జేసీ



తగ్గింపు ధరలకు కందిపప్పు, బియ్యం అందజేస్తున్న జేసీ బి.సుబ్బారావు

బాపట్ల, ఆగస్టు 1 : రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక కౌంటర్‌ల ద్వారా మరింత తగ్గించి అందిస్తున్న బియ్యం, కందిపప్పును ప్రజలందరు వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ బి.సుబ్బారావు కోరారు. పట్టణంలోని తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో గురువారం బియ్యం, కందిపప్పు విక్రయ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. కందిపప్పు ధర బహిరంగ మార్కెట్‌లో రూ.181 ఉండగా ప్రత్యేక కౌంటర్‌లో నిన్నటి వరకు రూ.160కు విక్రయించగా మరో రూ.10 తగ్గించి రూ.150కే అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా స్టీమ్ సన్నబియ్యం ప్రభుత్వం కిలో రూ.49 నుంచి రూ.48కు, రారైస్ కిలో రూ.48 నుంచి రూ.47కు తగ్గించి విక్రయిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి ఈబి విలియమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక కౌంటర్‌ను ప్రజలంతా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి బి.ఓంకార్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బివి.రత్నగుప్తా, అసోసియేషన్ నాయకులు పివి.రంగారావు, శిరీషా, సుధాకర్, జి.వెంకటేశ్వర్లు, నల్లమల్లి శ్రీనివాసరావు, దేవకి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

బాపట్ల,ఆగస్టు 1 : బడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజు 374వ జయంతి జాతీయ వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. జైగౌడ్ ఉద్యమం రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సంఘీయులంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈనెల 11వ తేది హైదరాబాద్‌లో ఉదయం 11గంటలకు జరిగే ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి తాతా జయప్రకాష్ నారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జివిఎల్ మోహన్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళీగౌడ్, పమిడిబోయన శ్రీనివాసరావు, నాగయ్య, రౌతు సురేంద్ర, నరసింహారావు, శ్రీనివాసరావు, చంటిబాబు, వెంకటేశ్వరరావు, కార్తీక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జడ్జి బాలాజికి ఘన సన్మానం

బాపట్ల, ఆగస్టు 1 : బాపట్ల 6వ అదనపు జిల్లా జడ్జి కెపి బాలాజి ఉద్యోగవిరమణ సందర్భంగా బాపట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మాట్లాడుతూ బాపట్లలో పనిచేసిన సమయంలో ఆయన అనేక కేసులను విచారించి కక్షిదారులకు చట్టపరంగా న్యాయం జరిగేలా కృషి చేశారన్నారు. జడ్జి బాలాజి మాట్లాడుతూ బార్ అసోసియేషన్ సభ్యులు త్వరితగతిన కేసు విచారించే దానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు జెడ్.బాషా, ఎన్.నరసింహారావు, ఆర్.వెంకటేశ్వర్లు, డి.భాస్కర్, కంచర్ల అవినాష్, కె.రవిబాబు, ఎం.శ్యామలా దేవి, జిఎస్.నాగమోహిని, కె.నాగలక్ష్మీ, బి.స్టాన్లీవిమల్‌కుమార్, సతీష్ రాజా, ఎం.సాంబశివరావు, వీరశేఖరరావు, లేళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ కనకదుర్గమ్మకు సారె సమర్పణ

కర్లపాలెం, ఆగస్టు 1 : కర్లపాలెం మండలంలోని దమ్మనవారిపాలెం గ్రామసర్పంచ్ గుర్రపుసాల వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలు ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి సారెను గురువారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గుర్రపుసాల వెంకటేశ్వరమ్మ, వెంకటేశ్వరరావు, పులుగు లక్ష్మారెడ్డి దంపతులు, చందు రేణుక, గుర్రపుసాల నిర్మల, మాడసాని సుజాత తదితరులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం తహసీల్దార్‌గా మెహర్‌కుమార్



మెహర్‌కుమార్

పిట్టలవానిపాలెం, ఆగస్టు 1 : పిట్టలవానిపాలెం మండల నూతన తహసీల్దార్‌గా పి.మెహర్‌కుమార్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తహసీల్దార్ మెహర్‌కుమార్ బదిలీపై పర్చూరు నియోజకవర్గం కారంచేడు మండలం నుంచి ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ కె.స్ఫూర్తి బదిలీపై వెళ్ళారు.

తహసీల్దార్‌కు టీడీపీ నేతల అభినందనలు

కర్లపాలెం, ఆగస్టు 1 : కర్లపాలెం మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.వెంకటరత్నంను కర్లపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పార్టీ నాయకులతో కలిసి గురువారం తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తహసీల్దార్‌ను పూలదండలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగూర్‌మీరావలి, వీరాంజనేయులు, మేకల విక్టర్, శవనం శ్రీనివాసరెడ్డి, సత్యంరాజు, బుల్లియ్య, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీకి కట్టుబడి పెన్షన్లు పంపిణీ

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



బాపట్లలో లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ తదితరులు

బాపట్ల, ఆగస్టు 1 : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్లు పెంచి ఇంటి వద్దకే తెచ్చి ఇచ్చే ఏర్పాట్లు చేశారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ స్పష్టం చేశారు. బాపట్ల పట్టణంలోని 24, 31 వార్డులలో పార్టీశ్రేణులు, అధికారులతో కలిసి నరేంద్రవర్మ లబ్ధిదారులకు పెన్షన్‌డబ్బులు అందజేశారు. గురువారం ఉదయం సాయంత్రం వరకు ఆయా ప్రాంతాలలో ఆయన పర్యటించి లబ్ధిదారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పెన్షన్‌డబ్బులు అందజేసి రాష్ట్రప్రభుత్వం పేదలపక్షాన పనిచేస్తుందని, అన్నివిధాలా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు సాంబశివారెడ్డి, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్లు వై.నాగరాజు, కె.రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్, నాయకులు శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన, బీజేపీనాయకులు తదితరులు పాల్గొని పండుగ వాతావరణంలో పెన్షన్లు పంపిణీ చేశారు.

● బాపట్ల రూరల్, ఆగస్టు 1 : ఎన్నికల హామీలలో ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు పెంచిన పెన్షన్ ఒక్కసారిగా లబ్ధిదారులకు అందించిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బాపట్ల మండలం పూండ్ల, నందిరాజుతోట గ్రామాలలో పెన్షన్ లబ్ధిదారులకు పార్టీనాయకులతో కలిసి గురువారం ఆయన పెన్షన్‌లను పంపిణీ చేశారు. అదేవిధంగా పూండ్ల, నందిరాజుతోటగ్రామాలలోని దేవాలయాలలో ఎమ్మెల్యే నరేంద్రవర్మ ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూండ్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ, బీజేపీ జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయశేఖర్, ఈవోపీఆర్డీ శరత్‌బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కావూరి శ్రీనివాసరెడ్డి, ఇనగంటి గాంధీ, టీడీపీ మండలఅధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, చెన్నుపాటి కిషోర్, బాపట్ల పార్లమెంట్ మహిళా విభాగ కార్యదర్శి పల్లం సరోజినీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం, ఆగస్టు 1 : మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డంవారిపాలెం గ్రామంలో గురువారం మండల, గ్రామ పంచాయతీ స్థాయి అధికారులు, సచివాలయాల ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ లబ్ధిదారులకు పెన్షన్‌లను పంపిణి చేశారు. వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 1000 రూపాయలు పెంచటానికి 5 సంవత్సరాలు పట్టిందన్నారు. గడ్డంవారిపాలెంలో ఇటీవల అనారోగ్యం దెబ్బతిన్న జెట్టి పవన్‌కుమార్‌కు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ రూ.15వేలు, అదేవిధంగా పలువురు లబ్దిదారులకు పెన్షన్‌లను పలువురికి పంపిణీ చేశారు. అదేవిధంగా పిట్టలవానిపాలెం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఎన్టీఆర్ భరోసా పించన్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.మేహర్‌కుమార్, ఎంపీడీవో బివి రమణమూర్తి, వివిధశాఖల అధికారులు సీహెచ్ సువార్త, ఈవోపీఆర్డీ కె.పద్మజ, కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు ఎండి అఫ్జల్, మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరియానేట్ సోపాటి, ఖాజీపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు దండు శ్రీనివాసరాజు, ఖాజీపాలెం టీడీపీ యువనాయకులు కొత్తపల్లి పృధ్విరాజు, అలంకార్‌రాజు, గోకరాజువర్మరాజు, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మద్దాల డేవిడ్, పెనుమాల డేవిడ్, జెట్టి నల్లయ్య, మెండు శ్రీనివాసరావు, పెనుమెత్స నరసరాజు, వేగేశన కిషోర్‌రాజు, కనుమూరి సాంబమూర్తిరాజు, కూటమినాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే బాపట్ల ఆర్డీవో గంధం రవీందర్ పాల్గొని ఖాజీపాలెం గ్రామవాసి పెనుమెత్స నరసరాజు (పండురాజు) గృహానికి వెళ్ళి పెన్షన్ పంపిణీ చేశారు. మండలంలో 14 గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం గురువారం 98 శాతం పూర్తయినట్లు పిట్టలవానిపాలెం ఎంపీడీవో బివి.రమణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు ఎంఈవో-1 ఉయ్యూరి వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ కె.పద్మజ, ఏపీఎం సంతోష్‌కుమార్, కె.రాజారత్నం, సీహెచ్ సత్యానంద్ పర్యవేక్షించారు.

● బాపట్ల, ఆగస్టు 1 : పేదల సంక్షేమమే ధ్యేయంగా భావించి రాష్ట్రప్రభుత్వం పెంచిన పెన్షన్లను ఒకటవ తేదీనే ఇళ్ళవద్దకు తీసుకొచ్చి పంపిణీ చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ బి.సుబ్బారావు తెలిపారు. బాపట్ల పట్టణ, మండలంలో గురువారం ఆయన అధికారులతో కలిసి ఇంటింటా తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు. లబ్దిదారుల అవసరాలను తెలుసుకొని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్, తహసీల్దార్ పి.కృష్ణకాంత్, కంకణాల బాలమ్మ, హైమావతి పాల్గొన్నారు.

● అమృతలూరు, ఆగస్టు 1 : ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. మండల పరిధిలోని కూచిపూడిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు గురువారం ఇంటింటికి వెళ్లి పేదలకు రూ.4 వేలు పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఆనందబాబు మాట్లాడుతూ పెన్షన్‌ల పెంపు జరగదని జగన్‌మోహనరెడ్డి ఎన్నికల సమయంలో మాట్లాడాడని, కాని చంద్రబాబు చెప్పిన మాట తూచ తప్పకుండా అది ఉదయం 6 గంటలకు పెన్షన్‌ను అందించారని అన్నారు. వలంటీర్ల వ్యవస్థ లేకుండానే పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. ఆయన వెంట యలవర్తి బ్రహ్మానందం, ఉసా రాజేష్, యలమంచిలి జగన్మోహనరావు, మట్లపూ డి జయపాల్, యలవర్తి రఘుబాబు, తుమ్మల కిషోర్, కూచిపూడి వెంకటేష్, మోర్ల అర్జున్, నాగరాజు, మొవ్వా శ్రీనివాసరావు, మూల్పూరు ఏసురత్నం, రామస్వామి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● భట్టిప్రోలు, ఆగస్టు 1 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు మండలంలో 97 శాతం పంపిణీ జరిగినట్లు మండల ప్రత్యేకాధికారి డాక్టర్ ఎం. హనుమంతరావు చెప్పారు. మండలంలో గురువారం జరుగుతున్న ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 8604 పింఛన్ లబ్ధిదారులు ఉన్నారన్నారు. ఉదయం 6 గంటల నుంచి సచివాలయ, ఇతర శాఖల ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో పించన్లు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మేకా శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



అంధ యువకుడు ఎమ్మెల్యే ద్వారా సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న చిత్రం

సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు చెప్పండి

● ఎమ్మెల్యేకు విన్నవించుకున్న అంధ యువకుడు

వేమూరు, ఆగస్టు 1 : వేమూరు మండలం పెరవలిపాలెం గ్రామానికి చెందిన అంధ యువకుడు కత్తి గోపికి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు గురువారం రూ.6 వేలు పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఆ యువకుడు ఆనందంతో ఎమ్మెల్యేకు నమస్కారం అంటూనే...ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నా నమస్కారం తెలియజేయండి.. దివ్యాంగులకు ప్రత్యేకంగా సాయం చేస్తున్నారు.. ఆయనకు కృతజ్ఞతలు చెప్పండి అంటూ ఆనందంగా విన్నవించుకున్నారు. అతని మాటలకు సంతోషపడ్డ ఎమ్మెల్యే భుజం తట్టి అభినందించారు.

● చుండూరు ఆగస్టు 1 : మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 97 శాతం పంపిణీ చేసినట్లు ఏవో సుధారాణి గురువారం తెలిపారు. మండలంలో 7,625 మంది పెన్షన్లుదారులు ఉండగా వీరికి ప్రతి నెలా రూ.3.14కోట్ల పెన్షన్లు అందిస్తున్నట్లు, శుక్రవారం పూర్తిస్థాయిలో మిగిలిన వారికి కూడా పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



14వవార్డులో పింఛన్‌ను అందిస్తున్న మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్

● రేపల్లె, ఆగస్టు 1 : బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం టీడీపీ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. పట్టణంలోని 14వ వార్డులో గురువారం పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి ఉన్నా పెన్షన్ దారులకు 1వ తేదీన పెన్షన్‌లు అందించటం జరుగుతుందన్నారు. గత జగన్ ప్రభుత్వంలో రూ.2 వేల నుంచి రూ.3 వేలు పెంచటానికి ఐదు సంవత్సరాలు పట్టిందని చంద్రబాబు మాత్రం ఒక్కసారిగా రూ.వెయ్యి పెంచి అవ్వాతాతలకు అండగా నిలిచారన్నారు. మండలంలోని పేటేరు గ్రామంలో తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు పించన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పలువురు కొత్త పెన్షన్‌లు పెట్టుకునే అవకాశం కల్పించాలని తహసీల్దార్ దృష్టికి తీసుకురాగా త్వరలో కొత్త పించన్ల దరఖాస్తుకు అవకాశం ఉంటుందని అప్పుడు ఆన్‌లైన్ ద్వారా అప్లైయ్ చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి, టీడీపీ నాయకులు పంతాని మురళీధరరావు, తాతా ఏడుకొండలు, మేకా రామకృష్ణ, పిన్నిబోయిన లక్ష్మీనరసింహ, వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, ఆర్‌ఐ ప్రసాద్, దేవగిరి రవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వేమూరు, ఆగస్టు 1 : మండలంలోని జంపని గ్రామానికి చెందిన ఎనగందల నరేష్(35) వేమూరు నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వస్తుండగా షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో ఎదురుగా వెళుతున్న ఎడ్ల బండిని ఢీకొన్నాడు. రోడ్డుపై పడిపోయిన నరేష్‌కు తీవ్ర గాయాలు కావటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. నరేష్‌కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. వేమూరు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు

పిట్టలవానిపాలెం, ఆగస్టు 1 : మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని కంచర్ల ప్రభుకుమారికి చెందిన 22వ షాపునకు సంబంధించి సివిల్ సప్లై డిటి ఓంకార్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రేషన్ దుకాణంలో ఎక్కువగా రేషన్ బియ్యం ఉండటంతో డీలర్లను ప్రశ్నించగా 7 క్వింటాళ్ళ బియ్యం రేషన్ అదనంగా ఉండటంతో సదరు డీలర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఇసుక లోడ్ లారీ బోల్తా

పిట్టలవానిపాలెం, ఆగస్టు 1 : అతివేగంగా వెళుతున్న ఇసుక లారీ టోల్ ప్లాజా వద్ద బోల్తాకొట్టిన సంఘటన ఇది. మండలంలోని రెడ్డిపాలెం టోల్‌ప్లాజాలో ఇసుక లోడ్ లారీ అతివేగంగా వస్తూ స్టీరింగ్ కంట్రోల్ తప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడిందని చందోలు ఎస్సై టి. అనీల్‌కుమార్ తెలిపారు. ఆ సమయంలో టోల్‌ప్లాజా నందు వెనుక వైపు నుంచి ఎలాంటి వాహనాలు రాకపోవటంతో ప్రమాదం జరగలేదని తెలిపారు. లారీలో ఉన్న డ్రైవర్, క్లీనర్‌లకు స్వల్పగాయాలైనట్లు తెలిపారు.

చిలుమూరులో చోరీ

కొల్లూరు, ఆగస్టు 1 : మండల గ్రామం చిలుమూరులో గురువారం మధ్యాహ్నం ఓ ఇంటిలో చోరీ జరిగింది. బాధితురాలు నాగిశెట్టి నాగలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తన కుమార్తెను పాఠశాలకు పంపి తాను పొలం వెళ్లానని, పాఠశాల నుంచి వచ్చిన తన కుమార్తె ఇంటి తలుపులు తెరిచి ఉండటం, ఇంటిలో వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉండటం, బీరువా తలుపులు సైతం తెరిచి ఉండటంతో విషయాన్ని తల్లికి ఫోన్ ద్వారా తెలిపింది. పొలం నుంచి వచ్చిన ఆమె బీరువాలో నగదుతో పాటు బంగారం కూడా పోయినట్లు గుర్తించింది. దీంతో తన ఇంటిలో చోరీ జరిగినట్లు గుర్తించి ఫోన్ ద్వారా 100కి డయల్ చేసి ఫిర్యాదు చేసింది. అక్కడ నుంచి కొల్లూరు పోలీస్‌స్టేషన్‌కు చోరీ సమాచారం రావడంతో పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి వెళ్లి బాధితుల నుంచి వివరాలు సేకరించారు.

అసభ్యకర పోస్టింగ్‌లపై కేసు నమోదు

కొల్లూరు, ఆగస్టు 1 : ఐటి మంత్రి నారా లోకేశ్, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్‌లపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు, కించపరిచే వ్యాఖ్యలు పోస్టింగ్‌లు పెట్టిన వ్యక్తిపై టీడీపీ కార్యకర్త ఫిర్యాదు చేశాడు. గురువారం ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మంత్రి, ఎంపీలపై ఆర్.భార్గవ్ అనే వ్యక్తి ట్విట్టర్ వేదికగా అసభ్యకర పదజాలం ఉపయోగిస్తూ కించపరిచే వ్యాఖ్యలు పోస్టు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కొండూరు సురేష్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడని అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మాజీ సర్పంచ్ ఆత్మహత్య

కొల్లూరు, ఆగస్టు 1 : మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొల్లూరులో చోటు చేసుకుంది. స్థానిక గౌడపాలెంకు చెందిన మార్గాన శివకుమారి (40) గతంలో టీడీపీ బలపరచడంతో సర్పంచ్‌గా గెలిచి ఐదేళ్లపాటు ప్రజలకు సేవలు అందించారు. గురువారం ఉదయం ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. దీనిపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. శివకుమారి మృతదేహాన్ని టీడీపీ మండల అధ్యక్షులు షైనేని మురళీకృష్ణ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గ్రంథాలయానికి ముఖ్యమంత్రి చిత్రపటం బహూకరణ

అమృతలూరు, ఆగస్టు 1 : స్థానిక గ్రంథాలయానికి టీడీపీ నాయకులు, సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు చిత్రపటాలను గురువారం అందజేశారు. వీటిని శరణుగిరి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కె.రవీంద్రబాబు, ఎన్.శ్రీను, శరణు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధునికి అశ్రుతాంజలి



బాపట్ల జిల్లా, కొల్లూరు మండలం, రావికంపాడు గ్రామస్తులు, శతాధిక వృద్ధులు శ్రీ మొవ్వా సుబ్బారావు గారు మండల గ్రామం వేమూరులో ది. 25-07-2024 గురువారం స్వగృహములో పరమపదించారు వారి పెద్దకర్మ కార్యక్రమం ది. 02-08-2024 శుక్రవారం వేమూరులోని స్వగృహము నందు నిర్వహించచున్నాము బంధుమిత్రులకు తెలియపరచుచున్నాము. మా ఇంటి పెద్దగా నిండునూరేళ్ళు సంతోష జీవనం సాగించి పరమపదించిన శ్రీ మొవ్వా సుబ్బారావు గారికి వైకుంఠ ప్రాప్తి కలగాలని కోరుకుంటూ... అశ్రుతాంజలి ఘటిస్తున్నాము...

కీ॥శే॥ మొవ్వా సుబ్బారావు గారు

జననం : 05-11-1924 వేమూరు మరణం : 25-07-2024

కుమారులు - కోడళ్ళు

మొవ్వా కోటేశ్వరరావు - సీతామహాలక్ష్మి

మొవ్వా సాంబశివరావు - శ్రీలక్ష్మి

మనుమరాండ్రు :

మన్నె జయ - కృష్ణ ప్రసాద్

కాసరనేని విజయ - శ్రీనివాసరావు

నాగళ్ళ నాగజ్యోతి - వంశీకృష్ణ

మనుమలు :

పుయ్యూరు నాగేశ్వరరావు - సంధ్యారాణి

పుయ్యూరు ఉపేంద్రబాబు - సుధారాణి

మరియు మునిమనుమలు, మునిమనుమరాండ్రు మరియు కుటుంబసభ్యులు

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

సంప్రదించండి 99854 11227 99854 02292

మీ హయాంలో ఉద్యోగాలు ఇచ్చారు.. వైసీపీ వాళ్ళు తొలగించారు

● మళ్ళీ సాయం చేయండని ఎమ్మెల్యేని వేడుకున్న మహిళలు

● సాయం చేస్తానని హామీ ఇచ్చిన ఆనందబాబు



పెరవలిపాలెంలో ఎమ్మెల్యే ఆనందబాబుకు సమస్యలు తెలుపుతున్న మహిళలు

వేమూరు, ఆగస్టు 1 : గతంలో తెలుగుదేశం గవర్నమెంట్‌లో మీరే మాకు యానిమేటర్లుగా ఉద్యోగాలు ఇప్పించారు, అన్నం పెట్టారు సంతోష పడ్డాం.. కానీ వైసీపీ ప్రభుత్వం రాగానే మమ్మల్ని తొలగించారు.. మేము ప్రశ్నించగా మీరు తెలుగుదేశం వాళ్ళు మేము మా వాళ్ళని వేసుకుంటాం అంటూ సమాధానం ఇచ్చారు.. మళ్ళీ మన ప్రభుత్వం వచ్చింది మీరు ఎమ్మెల్యే అయ్యారు తిరిగి మా ఉద్యోగాలు మాకు వచ్చేటట్టు సాయం చేయండి అంటూ వేమూరు మండలం పెరవలిపాలెం గ్రామానికి చెందిన మహిళలు ఎమ్మెల్యే ఆనందబాబుకు మొరపెట్టుకున్నారు. గురువారం ఆనందబాబు ఆ గ్రామంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు తమ సమస్యను విన్నవించుకోవడంతో పాటు స్థానిక టీడీపీ నాయకులపై కూడా అభియోగించారు. ఎమ్మెల్యే ఆనందబాబు దగ్గరికి వెళ్ళి సమస్య చెప్పుకోవడానికి రమ్మని ఆహ్వానిస్తే నాయకులు ఎవరూ స్పందించడం లేదని వాపోయారు. స్పందించిన ఆనందబాబు గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా పార్టీ శ్రేణులు వెంటనే స్పందించాలని తమ పరిధిలో కానీ పనిని తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. యానిమేటర్ల విషయంపై తాను పరిశీలించి వారికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. మరో ఇద్దరు వృద్ధులు తమకు అర్హత ఉన్నా, పెన్షన్లు ఆపివేశారని ఆవేదన వ్యక్తపరిచారు. తక్షణమే వాటిని పరిశీలించాలని తహసీల్దార్ సుశీలను ఆదేశించారు. పంచాయితీ పరిధిలోని సీసీ రోడ్డుకు అడ్డంగా పట్టాలు కట్టారని, వైసీపీ వాళ్ళు దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని వాటిని తొలగించేందుకు అధికారులు కూడా భయపడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. వాటిని తక్షణమే తొలగింప చేయాలం టూ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఎవరైనా అడ్డుపడితే తన దృష్టికి తీసుకురావాలని, దానిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ నాయకుల హర్షం

కొల్లూరు, ఆగస్టు 1 : ఎస్‌సి వర్గీకరణ బిల్లుకు సుప్రీంకోర్టు నుంచి అనుకూల తీర్పు వెలువడటంతో ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం కొల్లూరులో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీని బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నుండి ప్రదర్శనగా బస్టాండ్ సెంటర్‌కు తీసుకువచ్చి అక్కడ పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ సంఘీభావం తెలిపారు. టీడీపీ ఎస్‌సి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● వేమూరు, ఆగస్టు 1 : రిజర్వేషన్ల వర్గీకరణ విధానాన్ని ఆయా రాష్ట్రాల పరిధిలో నిర్ణయం చేసుకోవచ్చునంటూ సుప్రీం కోర్టు గురువారం తీర్పునివ్వడం హర్షణీయమని గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి షాలెంరాజు అన్నారు. కోర్టు తీర్పు ప్రకటించడంతో ఆయన వేమూరులోని బస్టాండ్ సెంటర్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. టీడీపీ నాయకులు యల్లమాటి రాజేంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చొరవతో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు న్యాయం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బందెల సురేష్, కూచిపూడి సుబ్బారావు, పచ్చిగళ్ళ అనీల్, దేవరాజ్, గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు సంజీవనితో సమానం : డీఎంహెచ్‌వో

బాపట్ల, ఆగస్టు 1 : తల్లిపాలు బిడ్డకు సంజీవనితో సమానమని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం ఏరియా వైద్యశాలలోని బాలింతల వార్డులలో మహిళలకు ఆమె అవగాహన కల్పించారు. ప్రసవం అయిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు తాగించాలని తద్వారా వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో డిఐవో డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ డాక్టర్ శేషకుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ బ్రహ్మం, బి.మరియమ్మ, సి.హెచ్‌వో నాగేశ్వరరావు, సూపర్‌వైజర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

● నగరం, ఆగస్టు 1 : పిల్లలకు తల్లిపాలు ఇవ్వటం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల అన్నారు. మండలంలోని ధూళిపూడి అంగన్‌వాడీ పరిధిలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం గ్రామం లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్వరాజ్యలక్ష్మి, తేజ్‌గిరిజ, ఎం.ప్రసన్నకుమారి, ఆయాలు పాల్గొన్నారు.

● కొల్లూరు, ఆగస్టు 1 : అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని సూపర్‌వైజర్ విజయలక్ష్మి ప్రారంభించారు. గురువారం కొల్లూరులోని 1, 14 అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు సూపర్‌వైజర్ పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు నీరజ, వనజ, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

● చుండూరు ఆగస్టు 1 : తల్లిపాల ద్వారానే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ పోలే కోటేశ్వరరావు తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం పెనుకుదురుపాడులో జరిగిన బాలింతలకు జరిపిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్ సిహెచ్‌ఓ వినుకొండ స్నేహలత, భువనేశ్వరి, తిరుమల, గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బాధితులకు తక్షణమే నగదు చెల్లించాలి

నగరం, ఆగస్టు 1 : పోస్టాఫీసులో జమచేసిన నగదును దారిమళ్ళించిన పోస్టల్ ఉద్యోగి ఒడుగు గోపిమనోజ్‌వర్మను కస్టడీలోకి తీసుకుని కట్టిన తమ నగదును చెల్లించే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని సీపీఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ మణిలాల్ అన్నారు. మండలంలోని సిరిపూడి పోస్టల్ కార్యాలయం వద్ద విచారణకు వచ్చిన సిబ్బంది, పోలీసులను కలిసి బాధితులకు న్యాయం చేయాలంటూ గురువారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర మండల కార్యదర్శి కొప్పులగోపి, బాధితుల పోరాట కమిటి సభ్యులు గోపి, కోటేశ్వరరావు, మల్లేశ్వరి, జ్యోతి, అంజలి పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లపై కేసులు నమోదు

కొల్లూరు, ఆగస్టు 1 : ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవీంద్రారెడ్డి గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పెసర్లంక గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లు బుధవారం కృష్ణానదిలో ఇసుక అక్రమంగా ట్రాక్టర్లలో నింపుకుని తీసుకు వెళుతూ మండల పరిధిలోని రావికంపాడులో ఇంటి ముందు వేసిన టెంట్‌ను ఓ ట్రాక్టర్ ఢీకొంది. దీంతో గ్రామస్తులు రెండు ఇసుక ట్రాక్టర్లను అడ్డుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్‌ఐ సిబ్బందితో అక్కడకు వెళ్లి ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించారు. ఇసుక అక్రమ రవాణాపై ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఫించన్, రేషన్ పంపిణీ పరిశీలించిన ఆర్డీవో



లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేస్తున్న ఆర్డీవో హేలాషారోన్

కొల్లూరు, ఆగస్టు 1 : పింఛన్, రేషన్ పంపిణీ కార్యక్రమాలను ఆర్డీవో హేలాషారోన్ పరిశీలించారు. కొల్లూరులోని ఎస్సీ కాలనీలో గురువారం వాహనం ద్వారా లబ్ధిదారులకు రేషన్ పంపిణీ కార్యక్రమానికి హాజరై రేషన్ పంపిణీ చేశారు. ఆర్డీవో మాట్లాడుతూ, రోజు 200 మంది లబ్ధిదారులకు రేషన్ అందించాలన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంతంలో లబ్ధిదారులకు పించన్ పంపిణీ చేసి పూర్తి స్థాయిలో మొదటి రోజే అందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నిరంజన్, ఆర్‌ఐ శివత్రివేణి, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే టీడీపీ మండల అధ్యక్షులు షైనేని మురళీకృష్ణ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఫించన్ సొమ్మును అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు

కొల్లూరు, ఆగస్టు 1 : తహసీల్దార్‌గా బి.వెంకటేశ్వర్లు గురువారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. చెరుకుపల్లి మండల తహసీల్దార్‌గా పని చేసి ఎన్నికల సమయంలో నెల్లూరు అర్బన్ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆయన సాధారణ బదిలీల్లో కొల్లూరు మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.



కొండను పరిశీలిస్తున్న అటవీ శాఖ జిల్లా అధికారి భీమయ్య

బొబ్బేపల్లి గ్రావెల్ కొండను పరిశీలించిన అటవీ అధికారులు

మార్టూరు, ఆగస్టు 1: మండలంలోని బొబ్బేపల్లి గ్రావెల్ కొండను గురువారం జిల్లా ఫారెస్ట్ అధికారులు పరిశీలించారు. గత కొన్నేళ్లుగా కొండ నుండి గ్రావెల్ ను అక్రమార్కులు తరలించి సొమ్ములు సంపాదించారు.అయితే ఇటీవల ఈ కొండ అటవీ శాఖ పరిదిలోకి వచ్చిందని గత రికార్డుల ద్వారా వెలుగులోకి రావడంతో ఫారెస్ట్ అధికారులు తరచుగా కొండ ను పరిశీలిస్తున్నారు. దాదాపుగా 350 ఎక రాలు కొండ ప్రాంతం అటవీ భూముల పరిదిలోకి రావడంతో రీసర్వే చేయించి కొండపై సరిహద్దులను ఏర్పాటుచేయాలనే ఉద్దేశ్యంతో అధికారులు కొండను పరిశీలించారు.అదేవిధంగా నాగరాజుపల్లి గ్రావెల్ కొండ ప్రాంతంలో అటవీ శాఖ పరిధిలో ఉన్నంతమేర రీసర్వే చేయించి అక్కడ కూడా సరిహద్దులు,ఏర్పాటుచేస్తామని, కొండ ఆక్రమణలకు గురయిన చోట వారికి ప్రాధమికంగా నోటీసులుకూడా జారీచేస్తామని,అనంతరం అటవీ భూములు చుట్టూ హద్దులు ఏర్పాటుచేస్తామని అధికారులు తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా అటవీ అధికారి ఎల్ భీమయ్య,బీట్ ఆఫీసర్ రమేష్ పాల్గొన్నారు.

నాగుల చెరువుకట్టపై వాకింగ్ ట్రాక్

ఇంకొల్లు, ఆగస్టు 1: ఇంకొల్లులో నాగులచెరువుకట్టపై ఉపాధి హామీ పథకం కింద రూ.10 లక్షలతో వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పంచాయతీ సెక్రటరీ కోటినాగయ్య తెలిపారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో ఇంకొల్లులో పలువురు ప్రముఖులు నాగులచెరువు కట్ట చుట్టూ అభివృద్ధి చేసి వాకింగ్ కోసం ట్రాక్‌ను ఏర్పాటు చేస్తే గ్రామస్థులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లారు. అప్పటిలో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే ఏలూరి సూచన మేరకు నాగులచెరువుకట్టను అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. గురువారం చెరువు చుట్టూ ఉన్న చిల్లచెట్లను ఎక్స్‌కవేటర్‌తో తొలగించే కార్యక్రమం చేపట్టారు. మరో రూ.35 లక్షలతో ఇంకొల్లు పంచాయతీ పరిధిలోని మురుగు కాల్వల నిర్మాణం చేయనున్నట్లు కార్యదర్శి కోటినాగయ్య తెలిపారు.

ఎస్ఐ దాడి ఘటనపై డీఎస్పీ విచారణ

బల్లికురవ, ఆగస్టు 1 : బల్లికురవలో మార్చి నెలలో టీడీపీ సానుభూతిపరుడైన వృద్ధుడు హనుమంతరావుపై ఎస్ఐ నాగశివారెడ్డి దాడి చేసిన సంఘటనపై గురువారం చీరాల ఇన్‌చార్జి డీఎస్పీ జగదీష్‌నాయక్ విచారణ చేశారు. ఆ దాడి సంఘటనపై అప్పట్లో వృద్ధుడు హనుమంతరావు ఎస్సైపై ఫిర్యాదు చేశారు. బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్లు ఉద్దేశపూర్వకంగానే తనపై దాడి చేసినట్లు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ నాగశివారెడ్డిని ఎన్నికల విధులకు కేటాయించారు. ఎన్నికల విధులలో ఆయన పలు విమర్శలు ఎదుర్కోవడంతో ఎస్ఐని సస్పెండ్ చేశారు. వృద్ధుడు హనుమంతరావు, కుటుంబ సభ్యులను, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ జగదీష్‌నాయక్ విచారించారు. వారు చెప్పిన వివరాలను నమోదు చేశారు.

అంజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వైవీ



అంజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వైవీ

పంగులూరు, ఆగస్టు 1 : మండలంలోని కొండమూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బంధువు భీమనాథం అంజిరెడ్డి కుటుంబ సభ్యులను రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి గురువారం రాత్రి పరామర్శించారు. అంజిరెడ్డి మృతికి గల కారణాలను ఆయన కుమారుడు సుబ్బారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అంజిరెడ్డి సతీమణి సీతాదేవి, కుమార్తె పద్మావతిని ఓదార్చారు. అంజిరెడ్డి చిత్రపటం వద్ద వైవీ నివాళులర్పించారు.

రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు జట్ల ఎంపిక



జిల్లా బీచ్ కబడ్డీ స్త్రీ, పురుషుల జట్టు సభ్యులు

చినగంజాం, ఆగస్టు 1: రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా స్త్రీ, పురుషుల జట్లను ఎంపిక చేసినట్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా కబడ్డీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చెరుకూరి పుల్లయ్య తెలిపారు. సోపిరాల గ్రామంలోని లలితా పరమేశ్వరి సమేత రామకోటేశ్వరస్వామి దేవస్థానంలో గురువారం జిల్లా కబడ్డీ జట్లను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. గత నెల 14వ తేదీన బీచ్ కబడ్డీ పోటీలకు జిల్లా స్త్రీ, పురుషుల కబడ్డీ జట్లకు ప్రాబబుల్స్‌ను ఎంపిక చేసి, జూలై 15వ తేదీ నుంచి గురువారం వరకు పురుషుల జట్టుకు స్థానిక రామకోటేశ్వరస్వామి దేవస్థాన ప్రాంగణంలో, స్త్రీల జట్టుకు పాకల సముద్ర తీరంలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పురుషుల జట్టులో 7గురుకి శిక్షణ ఇచ్చి, వారిలో ప్రతిభ చూపిన ఆరుగురుని, స్త్రీల జట్టులో శిక్షణ ఇచ్చిన 6గురిని జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. చిల్లర నరసింహారావు జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు ఎంపికైన జిల్లా స్త్రీ, పురుషుల కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేసినట్లు తెలిపారు. ఈ నెల 2 నుంచి 4వ తేదీ వరకు నెల్లూరు జిల్లా ఇందుకూరుపేటలో జరిగే రాష్ట్ర స్థాయి బీచ్ కబడ్డీ పోటీలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్త్రీ, పురుషుల బీచ్ కబడ్డీ జట్లు పాల్గొన్నట్లు పుల్లయ్య తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కబడ్డీ క్రీడాకారులు కుర్రి శ్రీనివాసరావు, భోగిరెడ్డి స్వామిరెడ్డి, పోలకం వెంకయ్యనాయుడు, ఫిజికల్ డైరెక్టర్ ముంగర సురేష్, రైల్వే గార్డ్ చిల్లర శేషబాబు, రిటైర్డ్ రైల్వే గార్డ్ పల్లపోలు గోపాలరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు నందు శ్రీరామ్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లా బీచ్ కబడ్డీ పురుషుల జట్టుకు వై.రాజశేఖర్‌రెడ్డి(కెప్టెన్), కోట హరిప్రసాద్‌రెడ్డి, గాలి లక్ష్మారెడ్డి, కుక్కల రామాంజనేయులురెడ్డి, బ్రహ్మారెడ్డి, ప్రసాద్‌రెడ్డి ఎంపిక కాగా, కోచ్‌లుగా భోగిరెడ్డి స్వామిరెడ్డి, మేనేజర్ తుమ్మలపెంట పద్మారావు ఉంటారు. స్త్రీల జట్టుకు వాయిల అర్చన (కెప్టెన్), కటారి భూమిక, వాయిల అపర్ణ, కొక్కిలిగడ్డ నందని, కుమారి సౌమ్య, కోడూరి త్రిపుర ఎంపికయ్యారు. వీరికి కోచ్‌లుగా పోలకం రామచంద్రారావు, మేనేజర్ దేవిరెడ్డి శ్రీనివాసరావు వ్యవహరిస్తారు.

ఒకటినే జీతాలు పడ్డాయ్!

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 1: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు ఒకటినే జీతాలు పడుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో వారికి జీతాలు, పెన్షన్లు ఎప్పుడు వేస్తారో తెలియని పరిస్థితి ఉండేది. ప్రభుత్వ ఉద్యోగులు వైసీపీ ప్రభుత్వంలో జీతాల కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇచ్చేవిధంగా వెంటనే చర్యలు తీసుకున్నారు. జూలై నెల 1వతేదీనే 50శాతం మందికి జీతాలు పడగా ఆగస్టు నెలలో 60శాతం మందికిపైగా ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు పడ్డాయి. గురువారం 1వతేదీ కావడంతో ఉదయాన్ని అనేక ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు తమ బ్యాంకు అకౌంట్లలో జీతాలు పడినట్లు మేసేజ్‌లు రావడంతో వారిలో ఆనందోత్సవాలు నెలకొన్నాయి.

జిల్లా నుంచే వర్గీకరణం..

నెరవేరిన లక్ష్యం



ఒంగోలులో గురువారం జరిగిన ఎమ్మార్పీఎస్ ర్యాలీ

- ఈదుమూడిలో ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్
- ఒంగోలు కేంద్రంగా కార్యకలాపాల విస్తరణ
- జిల్లాకు చెందిన నేతల క్రియాశీలక పాత్ర
- సుప్రీంతీర్పుతో ఆ వర్గీయులలో ఆనందోత్సాహాలు

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ ఆకాంక్ష గురువారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో సఫలమైంది. దేశం దృష్టిని ఆకర్షించడమే కాక విభిన్న అంశాలను చర్చకు తెచ్చింది ఆ ఉద్యమం. మూడు దశాబ్దాలకుపైగా అనేక అటుపోట్లను ఎదుర్కొని కొన్ని సందర్భాలలో చీలికలకు గురై బలహీనపడినట్లు కనిపించినా అంతిమంగా దామాషాకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించుకున్నారు. కాగా ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి బీజం పడింది, తొలి కార్యక్రమాలను నిర్వహించింది జిల్లాలోనే. మూడు దశాబ్దాల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమానికి ప్రధానంగా నాయకత్వం వహించింది వరంగల్‌కు చెందిన మందకృష్ణ మాదిగ అయినప్పటికి జిల్లా నుంచే ఆయనకు బలమైన తోడ్పాటు లభించింది. ఇక్కడే సమితి ఆవిర్భవించడమే కాక అత్యంత క్రియాశీలకంగా జిల్లాకు చెందిన వారు వ్యవహరించారు.

ఒంగోలు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామంలో 1994 జూలై 7న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యంతో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించింది. వరంగల్‌కు చెందిన పూర్వపు రాడికల్ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 13 మంది యువకులతో సమితి ఏర్పడింది. మందకృష్ణ అధ్యక్షుడిగా వ్యవహరించగా వామపక్ష విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన టంగుటూరు మండలం కారుమంచికి చెందిన కృపాకర్ మాదిగ కార్యదర్శిగా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈదుమూడికి చెందిన కొమ్మూరి కనకారావు, ఉసురుపాటి బ్రహ్మయ్య, పిల్లి మాణిక్యాలరావు వంటి జిల్లావాసులు ఉద్యమాన్ని జిల్లాలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేయడంలో మందకృష్ణకు తోడుగా నిలిచారు. రాజకీయ, సామాజిక అంశాలపై మందకృష్ణ చురుకుగా కదులుతున్న సమయంలో ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడుగా కొమ్మూరి కనకారావు, ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత అధ్యక్షుడిగా బ్రహ్మయ్య మాదిగలు ఎంపిక కావడం జిల్లాలో ఆ ఉద్యమానికి ఉన్న బలమైన బంధానికి నిదర్శనం. ఈదుమూడిలో ఆవిర్భావంతోపాటు ఒంగోలు కేంద్రంగా కార్యక్రమాలు పెద్దఎత్తున సాగాయి. కాగా కొంతకాలం తర్వాత ఇలాంటి కీలక నాయకులు విభేదాలతో ఒకరికి ఒకరు దూరమైనా ఎవరి పరిధిలో వారు ఉద్యమాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు.

1998లో ఆర్డినెన్స్ తెచ్చిన బాబు

1994 జూలై 7న ఈదుమూడిలో 13మందితో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం కేవలం రెండేళ్ల వ్యవధిలోనే నాటి చంద్రబాబు ప్రభుత్వం ఈ సమస్యపై కమిషన్ వేసేలా ఉద్యమాలు నడిపింది. అలాంటి ఉద్యమానికి సంబంధించిన తొలి బహిరంగసభ ఒంగోలులోనే జరిగింది. ఇక్కడ 1995 మే 31న దాదాపు లక్షమంది మాదిగ ప్రజలతో నిర్వహించిన సభకు మాజీమంత్రి టిఎం.సదాలక్ష్మీ హాజరయ్యారు. అక్కడి నుంచి ఉద్యమం విస్తరించి నెల్లూరు, విజయవాడ, హైదరాబాద్‌ల్లో భారీ సభలు, ఆందోళన నిర్వహణ, మాదిగ విద్యార్థి, ఉద్యోగులు, మహిళా, యువజన విభాగాలు ఏర్పాటు వంటివి పెద్దఎత్తున సాగాయి. రెండేళ్ల కాలంలోనే ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గుర్తించిన నాటి సీఎం చంద్రబాబు ప్రభుత్వం 1996 సెప్టెంబరు 10న రామచంద్రరాజు కమిషన్‌ను ఏర్పాటుచేయగా సానుకూలమైన నివేదిక ఇచ్చింది. దానికి వ్యతిరేకంగా మాలమహానాడు ఆవిర్భవించి నిరసనలు, ఆందోళనలు నిర్వహించగా అందులో నూ జిల్లాకు చెందిన వారు చురుకుగా పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయం తీసుకొని 1998 అక్టోబరు 1న ఆర్డినెన్స్ కోసం రాష్ట్రపతికి పంపగా 1999 నవంబరు 30న రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేశారు. తదనుగుణంగా 2000 ఏప్రిల్ 1న రాష్ట్రప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుచేయగా నాలుగేళ్లు ఆ లబ్ధిని పొందింది. దీనికి వ్యతిరేకంగా మాలమహానాడు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రానికి లేదని, పార్లమెంట్‌కు మాత్రమే ఉందని ఇవ్వడంతో రిజర్వేషన్లు ఆగిపోయాయి.

మూడు దశాబ్దాల ఉద్యమం

వర్గీకరణ కోసం పదేళ్లుగా ఎమ్మార్పీఎస్ వివిధ రూపాలలో ఆందోళనలు కొనసాగిస్తూనే ఉంది. చివరకు ఈ అంశంపై భారత అత్యున్నత న్యాయస్థానం ఏడుగురు సభ్యుల ధర్మాసనం గురువారం సంచలన తీర్పును వెలువరించింది. కాగా మూడు దశాబ్దాల పాటు సాగిన ఉద్యమ ఆవిర్భావం, అనంతరం హైదరాబాద్‌కు సమానంగా ఒంగోలు కేంద్రంగా ఆ సమితి సాగించిన కార్యకలాపాలను ఆయా వర్గాలు గుర్తుచేసుకుంటున్నాయి. అనేక ఆటుపోట్లను, వందలాది కేసులను ఎదుర్కొని నడిపిన ఈ ఉద్యమంలో జిల్లాకు చెందిన కార్యకర్తలు అనేక మంది జైళ్ల పాలు కావడమే కాక కొందరు ప్రాణాలు కోల్పోయారు. కాగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి పాతికేళ్లు అయినా సందర్భంగా మందకృష్ణ, బ్రహ్మయ్యల నేతృత్వంలో ఈదుమూడిలో భారీ బహిరంగసభను నిర్వహించి స్ఫూపాన్ని ఆవిష్కరించారు. నాటి సభలో కేంద్ర మంత్రిగా ఉన్న బీజేపీ నేత కిషన్‌రెడ్డి పాల్గొని వర్గీకరణకు సానుకూలమని ప్రకటించారు. తాజాగా గత జూలై 7న ప్రస్తుత అధ్యక్షుడు బ్రహ్మయ్యమాదిగ ఆధ్వర్యంలో వార్షికోత్సవం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యంతో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావం జరిగినా ఆ ఉద్యమం స్ఫూర్తితో అనేకమంది కార్యకర్తలు నేటికి వివిధ సామాజిక ఉద్యమాలలో, రాజకీయ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటున్నారు.

వర్గీకరణ తీర్పుపై ఎమ్మార్పీఎస్ సంబరాలు

ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో జిల్లాలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకొన్నారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ, వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఒంగోలులోని హెచ్‌సీఎం కాలేజీ, కలెక్టరేట్ ఎదుట, జిల్లాలోని అన్ని ప్రాంతాలలో అంబేద్కర్ విగ్రహాలతోపాటు, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పాలభిషేకాలు చేసి, ర్యాలీలు నిర్వహించి సంతోషాలు పంచుకున్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ భవనంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ముప్పై ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ పోరాటానికి తగిన ప్రతిఫలం దక్కిందన్నారు. గురువారం సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు అభినందనీయమన్నారు. తమ నాయకుడు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో చేపట్టిన ఉద్యమం ఎస్సీలను ఏబీసీడీలుగా విభజించాలనే డిమాండ్‌తో చేసిన ఉద్యమానికి అనేక అడ్డంకులు వచ్చాయన్నారు. ఈ పోరాటంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును దేశం మొత్తం హర్షిస్తుందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, టీడీపీ కూటమికి తాము మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు వర్గీకరణ బిల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా తమకు కొంతమేర మేలు జరిగిందన్నారు. కాగా ఇప్పుడు పూర్తి స్థాయిలో ఊరట లభించిందని, ఈ సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తొరటి ఆనంద్, బిక్షాలు, నేలపాటి రాజు, తిరువీధి బాబు, మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు సర్వేపల్లి రవిరాజ్, కత్తి ఐజక్, జిర్రా బాబూరావు, తేళ్ళ జాలరావు, పి.కిషోర్, నక్కిపోయిన కోటేశ్వరరావు, రావినూతల కోటయ్య, గద్దల విల్సన్ కుమార్, కొమ్మూరి రవిచంద్ర, జంద్రాజుపల్లి అంజనేయులు మాదిగ, జి. ప్రభుదాస్, పాల్గొన్నారు.

'మదర్ మిల్క్ బ్యాంకులు' ఏర్పాటుకు చర్యలు

- కలెక్టర్ అన్సారియా
- ఘనంగా తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు(కార్పొరేషన్), ఆగస్టు 1: పిల్లలకు ఆస్తి, మంచి చదువుకు ఎలాంటి ప్రాధాన్యత ఇస్తా మో, అంతకుమించి పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వల్ల మంచి ఆరోగ్యాన్ని అందించవచ్చని, తల్లిగా తాను కూడా అదే నిర్ణయం తీసుకున్నానని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం ఒం గోలులోని జీజీహెచ్‌లో తల్లిపాల వారోత్సవాలను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. బిడ్డలకు తల్లి పాలు పలుకారణాల వల్ల ఇవ్వలేకపోయే వారికి మదర్ మిల్క్ బ్యాంక్స్ (ఫీడింగ్ బ్యాంకులు) జిల్లా లో ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని గుర్తించామని తెలిపారు. ఆ దిశగా చర్యలు తీసుకుంటామని కలె క్టర్ వెల్లడించారు. వెయ్యి రోజులపాటు తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం ఎంతో ఉత్తమమైన మార్గమని, ప్రజల్లో ఈ విషయంపై పూర్తి అవగాహన కల్పిం చాలని సూచించారు. ఇద్దరు బిడ్డల తల్లిగా తాను ఇదే తరహా పాటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొం డలు మాట్లాడుతూ బిడ్డకు తల్లి తన పాలు ఇవ్వని పక్షంలో బ్రెస్ట్‌కేన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నా యన్నారు. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తల్లులు అందరూ తమ బిడ్డలకు పాలు ఇవ్వడం తప్పని సరి పేర్కొన్నారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డా క్టర్ దుర్గాభవానీ మాట్లాడుతూ జీజీహెచ్‌లోని పనిచేస్తున్న సిబ్బందితోపాటు వచ్చే రోగులకు ఫీడ్ రూములు ఏర్పాటు చేశామన్నారు. వారం రోజులపాటు తల్లిపాలపై పలు అవగాహన కార్యక్రమా లు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలపై ఆరోగ్యకేంద్రాలలో ప్రజల కు అవగాహన కల్పిస్తామని చెప్పారు. చిన్నపిల్లల విభాగం అధికారి డాక్టర్ ఎలిజబెత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

ఒంగోలు(కలెక్టరేట్): ప్రభుత్వ సహాయంతో ప్రారంభమైన గృహ నిర్మాణాలు త్వరగా పూర్తయ్యే లా చూడాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదే శించారు. గృహ నిర్మాణ సంస్థ, టిడ్కో ఆధ్వర్యంలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణాల స్థితిగతులపై గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయా శాఖల అధికారులతో స మీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో చే పట్టిన ఇళ్ళ నిర్మాణాలలో పూర్తనవి, వివిధ దశ లలో ఉన్నవాటి వివరాలను పవర్ పాయింట్ ప్ర జంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు త్వరగా ఇళ్ళు పూర్తి చేసుకునే చూడాలన్నారు. ఎద్దైనా స మస్యలు ఎదురైతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయిలో సంబంధిత శాఖలన్ని సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. టిడ్కో కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం చెల్లింపులు జరిగిన పనులు త్వరగా పూర్త య్యేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పీడీ పేరయ్య, ఒంగోలు, మార్కాపురం ఈఈలు పెరుగు శ్రీనివాస్‌ప్రసాద్, దశరథిశర్మ, డీటీకో ఈఈ వెంకటేశ్వరరావు, డీఈఈ వీరబ్రహ్మా చారి తదితరులు పాల్గొన్నారు.

రొయ్యల సాగులో మేలైన పద్ధతులు పాటించాలి

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 1 : రొయ్యల సాగులో మేలైన పద్ధతులు పాటించి మంచి దిగు బడులు సాధించే దిశగా అడుగులు వేయాలని మత్స్యశాఖ కమిషనర్ టి.శంకర్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో గురువారం రొయ్యల పెంపకందారులు, హెచరీలయాజమాన్యం, ప్రాసెసింగ్ ప్లాంట్ల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు రొయ్యల రైతు సంఘం నాయకులు మాట్లా డుతూ నాసిరకం సీడ్ వల్ల తీవ్రంగా నష్టపోయా మని ఆవేదన వ్యక్తం చేశారు. పి.మోనోడాన్ సీడ్ ను వైష్ణవి హెచరీ గూడూరు నుంచి, మున్నంగి హెచరీ నెల్లూరు నుంచి దిగుమతి చేసుకున్న సీడ్ వల్ల రొయ్య ఎదుగుదల తగ్గిపోయి రైతులు తీవ్రం గా నష్టపోవాల్సి వచ్చిందని చెప్పారు. దీనిపై కమిషనర్ శంకర్ మాట్లాడుతూ ఆయా హెచరీ లసీడ్ శాంపిల్స్‌ను సేకరించి ఎస్ఎఫ్‌డీబీ హైద రాబాద్ ల్యాబ్‌కు పంపడం జరిగిందన్నారు. ఆ ల్యాబ్ నుంచి నివేదిక వచ్చాక ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. అనంతరం కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రొయ్యల సాగు కోసం మంచి నాణ్యమైన సీడ్‌ను అందించే విధంగా హెచరీలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు సంబంధించిన అంశాలను దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ఒంగోలు, నెల్లూరు మత్స్యశాఖ అధి కారులు ఆవుల చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.నాగేశ్వరరా వు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వీవీ ఆర్.బాబు, సంఘం అధ్యక్షుడు గోపీనాథ్ తదితరు లు పాల్గొన్నారు.

బడుల్లో మోగిన ఎన్నికల నగారా

ఒంగోలు(విద్య), ఆగస్టు 1: ప్రభుత్వరంగ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ(ఎస్ఎంసీ)ల పునర్వ్యవస్థీకరణ కోసం ఎన్నికల ని ర్వహణకు నగారా మోగింది. పాఠశాలల హెచ్‌ఎంలు గురువారం ఉదయం ఎస్ఎంసీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీచేశారు. మధ్యాహ్నం 1 గంటకు ఎన్నికల్లో పాల్గొనే తల్లిదండ్రుల ఓటర్ల జాబితాను హెచ్‌ఎంలు ప్రకటించారు. మధ్యాహ్నం 2 గంటలకు ఓటర్లకు అందుబాటులో ఉండేలా ఓటర్ల జాబితాలను పాఠశాల నోటీసు బోర్డులో ప్రదర్శించారు.

జిల్లాలోని 2,427 ప్రభుత్వరంగ పాఠశాలలకు ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహిస్తున్నారు. వీటిలో సింహభాగం అంటే 2,126 మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో మొదట సభ్యులను ఎన్నుకుంటారు. వారు తమలో ఒకరిని చైర్మన్‌గా, మరొక రిని వైస్ చైర్మన్‌గా ఎన్నుకుంటారు. ఈనెల 5 ఓటర్ల జాబితాలపై అభ్యంతరాలను స్వీకరించి అదే రోజు సాయంత్రానికి తుది జాబితాను ప్రకటిస్తారు. 8న ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహిస్తారు. ఉదయం 7.30 నుంచి ప్రక్రియ ప్రారంభమవుతుంది. మొదట ప్రతి తరగతి నుంచి ఎస్ఎంసీ సభ్యులను ఎన్నుకొని అదేరోజు మధ్యాహ్నం చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకుంటారు. సాయంత్రం మొదట సమావేశం జరుగుతుంది. ఎన్నికలను రాజకీయాలకతీతంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

11లోపు డీఈఎల్ఈడీ పరీక్ష ఫీజు చెల్లించాలి

ఒంగోలు(విద్య), ఆగస్టు 1 : డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఎల్ఈడీ) 2023-25 బ్యాంచ్ రెగ్యులర్, 2021-23, 2021-2024 బ్యాచ్‌లు ఒకసారి ఫైయిలైన విద్యార్థులు రెండవ సెమిస్టర్ పరీక్ష ఫీజు ఈనెల 11వ తేదీ లోపు చెల్లించాలని షైనంపాడు డైట్ ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫీజు రూ.150, అపరాధరుసుంతో ఈనెల 19వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లింపునకు అవకాశం కల్పించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష ఫీజు చెల్లించి పరీక్షలకు హాజరు కావాలని ఆయన కోరారు.

ఎస్సీ వర్గీకరణపై సర్వత్రా హర్షం



బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రతినిధులు

విజయనగర్‌కాలనీ (చీరాలటౌన్), ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణకు అత్యున్నత న్యాయస్థానం అనుకూల తీర్పును ఇవ్వడంపట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. పలువురు మాదిగ సామాజికవర్గం నాయకులు అన్నారు. గురువారం వెల్లడించిన తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రతినిధులు చీరాల మండల పరిధిలోని విజయనగర్ కాలనీలో బాణసంచా కాల్చారు. అందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ, ఉపకులాల స్థితిగతులను బేరీజు చేసుకుని 1994 జూలై 7న ఉమ్మడి ప్రకాశం జిల్లా చీరాల నుంచి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని మంద కృష్ణమాదిగ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ విజయం దాదాపుగా 30 ఏళ్ల పోరాటానికి ప్రతిఫలమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య, వందనం మాదిగ, తేళ్ల దేవదానం, ఏసుపాదం, తేళ్ల లక్ష్మీ శేఖర్, చైతన్య తాళ్లూరి రాజా, పిడతల అభిషేక్, తేళ్ల రాంబాబు, సుబ్బారావు, వంశీ, చుండూరి నాగేశ్వరరావు, సాంసన్, నల్లయ్య, సైమన్, వందనం, పోలయ్య, కిరణ్, యోహాన్, నాగరాజు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

అద్దంకిటౌన్ : ఎస్సీ వర్గీరణపై సుప్రీం కోర్టు తీర్పు పట్ల మాదిగ ఉద్యోగులు, సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం అద్దంకిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్పీ నాయకుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాణసంచా కాల్చి, కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు అనపర్తి రమేష్ గంగవరపు సిద్దు, కోటయ్య, పూనూరి నరేంద్ర, చక్రవర్తి, బుల్లియ్య, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు పాల్గొన్నారు.



అద్దంకి అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహిస్తున్న నేతలు

మేదరమెట్ల : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు మందా ఆమోస్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం తీర్పుతో మాదిగ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు.

పంగులూరు : ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు వందతరాల భవిష్యత్‌ను నిర్దేశించబోతుందని ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వరపర్ల సుబ్బారావు అన్నారు. ముప్పవరం గ్రామంలో అయన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ కృష్ణప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

అమ్మబడును

తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు సిటీలో రన్నింగ్ హోటల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, హాస్టల్స్ & ఫ్లాట్లు, ఖాళీ స్థలాలు, ఇల్లులు అమ్మబడును. సంప్ర॥ 97042 50705.
AJO-20007

WANTED STAFF

Situation Vacant : 1) Asst. Surgeon / Doctor-1, 2) Receptionist : Degree with Good Spoken English & Experience, 3) Ward Staff : Experience in ward / ICU / OT / Night Duties, 4) Security Staff Wanted. Deatils Contact : 9491666047 / 9440942757.
AJO-190199

WANTED STAFF

ఒమేగా హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని వంట పని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 20k. Phone : 8977639662 / 8977639663
AJH-4211

WANTED

ఉమ్మడి ప్రకాశం జిల్లా మార్టూరు (మం) బొబ్బేపల్లి (గ్రా)లో ఇంటి వద్ద సహాయకురాలుగా ఉండుటకు చదువుకున్న హిందూ యువతి కావలెను. అర్హతను బట్టి జీతం 10,000 నుండి 12,000 వరకు ఉండును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 72931 99999.
AJG-191780

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి ద్వారా బహిరంగ ప్రకటనలు, లీగల్ ప్రకటనలు, అంత్యక్రియలు, శ్రద్ధాంజలి, వర్ధంతి అన్నిరకాల ప్రకటనలు తెలియజేయుడి.

జన్మదిన వేడుకలు
వివాహ శుభాకాంక్షలు
విదేశీయాన శుభాకాంక్షలు
స్వదేశాగమన శుభాకాంక్షలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

మొదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి.
ప్రతి ప్రకటనపై GST 5% అధనం.

ఒంగోలు : 99854 11071, 97036 18694, 95053 05888
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358

ఆంధ్రజ్యోతి పత్రిక కొరకు సంప్ర॥ 9985411484

కాలనీల్లో వసతులు కరువు..!

- జగనన్న ఇళ్లకు వైసీపీ గ్రహణం
- కట్టిస్తామని మాట తప్పిన జగన్‌రెడ్డి
- రోడ్లు, డ్రైన్లు, తాగునీటి ఏర్పాట్లపై నిర్లక్ష్యం
- నివాసం ఉండటానికి విముఖత చూపుతున్న లబ్ధిదారులు
- సౌకర్యాలు కల్పించాలని చంద్రబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి

అద్దంకి, ఆగస్టు 1 : కొత్త కాలనీలు కాదు.. ఏకంగా ఊర్లే ఏర్పడుతున్నాయి.. ఇది గత వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి నుంచి గల్లీ స్థాయి నాయకుడు వరకు ఊదరగొట్టిన ప్రసంగాలు... అయితే లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు పంపిణీపై చూపించిన శ్రద్ధ ఆ తరువాత ఆ కాలనీలలో మౌలిక వసతులు కల్పనపై పెట్ట


అద్దంకి పట్టణంలోని బొమ్మనంపాడు రోడ్డులో జగనన్న కాలనీ వ్యూ


బొమ్మనంపాడులో కాలనీకి వేయని రోడ్డు

లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఊర్లు ఏర్పడడం మాట అలా ఉంచితే వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆయా కాలనీలలో నివాసం ఉండే పరిస్థితి లేకుండా పోయిందని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి పేదకూ ఇంటిని తానే నిర్మించి ఇస్తామని చెప్పి జగన్‌రెడ్డి మోసం చేశారని లబ్ధిదారులు విమర్శిస్తున్నారు. జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం పై లబ్ధిదారుల మెడ మీద కత్తి పెట్టి మరి పూర్తి చేయించారు. లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చిన 1.80 లక్షల రూపాయలు పునాదికి కూడా సరిపోని పరిస్థితి. దీంతో అత్యధిక శాతం లబ్ధిదారులు అప్పులు చేసి ఇళ్లను నిర్మించారు. అప్పులు చేసకొని మరి కట్టుకున్న ఇంట్లో కనీసం ఉందా మన్నా అక్కడ వసతులు లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క విద్యుత్ వసతి మినహా ఎలాంటి సౌకర్యాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అద్దంకి పట్టణంలో మూడు చోట్ల బొమ్మనంపాడు రోడ్డు, వేలమూరిపాడు రోడ్డు, నాగులపాడు రోడ్డులలోని సుమారు 2వేల మందికి ఇళ్ల పట్టాలను అందజేశారు. సుమారు సగం మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు. వీటిలో కొంత మంది నిర్మాణం పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేసి నివాసం కూడా ఉంటున్నారు. ఎన్నికలకు ముందు గృహ ప్రవేశాలను వైసీపీ నాయకులు ఆర్భాటంగా చేయించారు. అయితే కాలనీల్లో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి వసతిని కల్పించడంలో వైసీపీ ఘోరంగా విఫలమైంది. దీంతో ఇళ్లల్లో చేరినవారు ఖాళీ చేసి పట్టణానికి వచ్చారు. వివిధ దశల్లో నిలిచిన గృహ నిర్మాణాలపై లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో కాలనీల్లో వసతుల కల్పనకు కృషి చేయాలని లబ్ధిదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.


వేలమూరిపాడు : కాలనీ రోడ్డులలో నిలిచిన నీరు


పురుగు మందులను పరిశీలిస్తున్న ఏడీఏ మోహనరావు

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

చెరుకూరు(పర్చూరు), ఆగస్టు 1 : పురుగు మందులను ఎంఆర్‌పీ రేట్లకే విక్రయించాలని, నిబంధనలు అతిక్రమించి అమ్మితే చర్యలు తీసుకుంటామని పర్చూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.మోహనరావు దుకాణ యజమానులను హెచ్చరించారు. గురువారం కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలోని వినాయక ట్రేడర్స్, శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్ పురుగు మందుల దుకాణాలను వ్యవసాయాధికారులు తనిఖీ చేశారు. ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులను విక్రయించరాదని, అలా విక్రయిస్తే సంబంధిత దుకాణదారునిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి కె.సుధీర్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా ప్రశాంతి బాధ్యతల స్వీకరణ



మార్టూరు, ఆగస్టు 1 : తహసీల్దార్‌గా ప్రశాంతి గురువారం కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. ఆమె సంతమాగులూరు మండలం నుంచి బదిలీపై మార్టూరుకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ప్రశాంతికి డీటీ శివ శ్రీను, రీసర్వే డీటీ కోదండరామ్, ఆర్ఐ రహమాన్ బాషా తదితర ఉద్యోగులు స్వాగతం పలికారు.

పచ్చ దోమపై అప్రమత్తం


పత్తి పంటను పరిశీలిస్తున్న ఏవో కుమారి

బల్లికురవ, ఆగస్టు 1 : ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పత్తి పంటలో పచ్చ దోమ అధికంగా ఉందని దీనిపై రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి కుమారి సూచించారు. మండలంలోని కె.రాజుపాలెం గ్రామంలో రైతులు సాగు చేసిన పత్తి పంటను ఏవో రైతులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా పచ్చ దోమతో పత్తి ఎదుగుదల లేకుండా నశించిపోతుందని రైతులు ఏవో దృష్టికి తెచ్చారు. దీనిపై ఆమె మాట్లాడుతూ దోమ నివారణకు 25 రోజుల పంటకు మోనోక్రోటో ఫాస్, నీటిని 1:4 నిష్పత్తిలో కలిపి కాండానికి పూత పూయాలని, 40 రోజుల పంటకు కూడా ఇలానే చేస్తే రసం పీల్చే పురుగులు సమర్ధవంతంగా నివారించవచ్చని సూచించారు. ఈ పరిశీలనలో ఎంపీఈవో గుణశేఖర్ పాల్గొన్నారు.

రోగ నియంత్రణకు సహకరించాలి

సాల్మన్ సెంటర్(చీరాలటౌన్), ఆగస్టు 1 : పరిసరాల పరిశుభ్రత పాటించి గ్రామంలో రోగ నియంత్రణకు ప్రజలు సహకరించాలని సాల్మన్ సెంటర్ పంచాయతీ కార్యదర్శి బుచ్చిబాబు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెక్రటరీ గ్రామంలో ఫాగింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈక్రమంలోనే చెత్త సేకరణ జరుగుతున్నట్లు చెప్పారు. ప్రజలు కూడా నివాసాల్లో మురుగు, వ్యర్థాలు నిల్వలు లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో 210వ నేత్రదానం

అద్దంకిటౌన్, ఆగస్టు 1 : రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో గురువారం 210వ నేత్రదానం జరిగింది. పట్టణంలోని కాకానిపాలెంకు చెందిన బెజవాడ సుబ్బులు (90) మృతి చెందగా, వారి కుమారులు సుబ్బారావు, రామారావు, శ్రీనివాసులు అనుమతితో రోటరీ క్లబ్ సభ్యులు పెదకాకాని శంకర కంటి వైద్యశాలకు సమాచారం అందించారు. డాక్టర్ చేతన్ బృందం సుబ్బులు కార్నియాలను సేకరించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వీరయ్య, మురళీ సుధాకరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాగండ్లలో నేత్రదానం

ఇంకొల్లు : నాగండ్లలో గురువారం నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన గాడిపర్తి ఆంజనేయులు (67) మృతి చెందగా, ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు శంకర కంటి వైద్యశాల వైద్యులు నేత్రాలను సేకరించారు. నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులు నరసమ్మ, నరసింహారావు, నాగేశ్వరరావు, రమేష్‌ను అవయవదాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామ్మోహనరావు, జెట్టి వెంకటేశ్వర్లు, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రఫి, చుండి సాంబశివరావు, రోటరీ సభ్యులు అభినందించారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును రద్దు చేయాలి

అద్దంకిటౌన్, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించి రద్దు చేయాలని మాలమహానాడు అద్దంకి నియోజకవర్గ అధ్యక్షుడు అంకం కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం అద్దంకిలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కోర్టు తీర్పుపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాగయ్య, వంశీ, అంకమ్మరావు, హనుమంతరావు, శ్రీనివాసరావు, నరసయ్య శ్రీ కృష్ణ, రాజశేఖర్, అనంద్, కోటేశ్వరరావు, పూర్ణయ్య పాల్గొన్నారు.

మోటార్ సైకిలిస్ట్‌కి గాయాలు



మేదరమెట్ల, ఆగస్టు 1 : జాతీయ రహదారిలో కొరిశపాడు ఫ్లైవోవర్ వద్ద మోటార్ సైకిల్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. గురువారం ఒంగోలులో ఉంటున్న బత్తుల నాగేశ్వరరా వు ముప్పవరంలో వృద్ధాప్య పింఛన్ తీసుకోవడానికి రామచంద్రరావుతో కలిసి ముప్పవరం వెళ్తున్నారు. కొరిశపాడు ఫ్లైవోవర్ వద్ద గుర్తు తెలియని కారు ఢీకొనడంతో రామచంద్రరావు, నాగేశ్వరరావు ఇద్దరూ గాయపడ్డారు. వారిని 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

దాతల సాయం అభినందనీయం

- ఎలిమెంటరీ స్కూల్‌కి ఎల్ఈడీ ప్రొజెక్టర్ అందజేత
- ప్రవాసాంధ్రుడు సూర్యను అభినందించిన ఏలూరి

బోడవాడ(పర్చూరు), ఆగస్టు 1 : విద్యాభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎంఈవో పి.వెంకట్రామయ్య అన్నారు. పర్చూరు మండలం బోడవాడ గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాలకు గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రుడు తేలప్రోలు సూర్యనారాయణ రూ.లక్ష విలువ చేసే డిజిటల్ ప్రొజెక్టర్ కిట్‌ను గురువారం అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈవో మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వంతోపాటు, దాతలు అందజేస్తున్న సహకారం హర్షణీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల అధునీకరణ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మెరుగైన విద్యను అందిచాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆకాంక్ష మేరకు సూర్య తన సొంత గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రొజెక్టర్‌ను అందజేశారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి కృష్ణ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు. తేలప్రోలు సూర్య కృషి ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అభినందించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వంతోపాటు, ప్రజలు భాగస్వామ్యం కావాలని ఏలూరి కోరారు.


డిజిటల్ కిట్‌ను అందజేస్తున్న సూర్య కుటుంబ సభ్యులు


వారోత్సవాలను నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది

తల్లిపాలతో చిన్నారులకు ఆరోగ్యం

బల్లికురవ, ఆగస్టు 1 : పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టిస్తే వారు ఆరోగ్యంగా జీవిస్తారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సలోమి, విజయనిర్మ తెలిపారు. గురువారం మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు, రామాంజనేయపురం గ్రామాలలో ప్రపంచ తల్లి పాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ చిన్నారులు, తల్లులతో ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలతో కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. పూర్వ కాలంలో బిడ్డ జన్మించిన వెంటనే తల్లి పాలు పట్టించే వారని, ఆ రోజుల్లో పిల్లలు ఎలాంటి అనారోగ్యానికీ గురికాకుండా ఆరోగ్యంగా ఉండేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం పుట్టిన పిల్లలకు డబ్బాపాలను అలవాటు చేస్తుండడంతో రోగాలకు గురవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు నాగమణి, అంకమ్మ, మహలక్ష్మి పాల్గొన్నారు.

కౌలు రైతులకు ప్రభుత్వ అండ



బ్యాంక్ మేనేజర్‌కు జాబితాను అందజేస్తున్న వ్యవసాయాధికారులు

చీరాలటౌన్, ఆగస్టు 1: వాస్తవ కౌలుదారు రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ పేర్కొన్నారు. కౌలుదారులకు సాయం అందించే క్రమంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మండలానికి 370 పంట సాగు దారు హక్కు పత్రం (కార్డులు) లక్ష్యమని చెప్పారు. ఇప్పటికే 289 మందికి కార్డులు జారీ చేసినట్లు వివరించారు. ఈ కార్డులు వలన భూ యజమాని హక్కుకు రక్షణ, కౌలు రైతులకు పంట రుణాలు, సున్నా వడ్డీ, ఉచిత క్రాప్ ఇన్స్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ, పంట ఉత్పత్తుల కొనుగోలు తదితర సౌకర్యాలు ఉంటాయని వివరించారు. ఈ క్రమంలోనే 89 మందికి ముందస్తు రుణాలు ఇవ్వాలని యూనియన్ బ్యాంకు గవినివారి పాలెం బ్రాంచి మేనేజర్ రమేష్‌కు జాబితాను అందజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిని సుమతి, ఫీల్డ్ ఆఫీసర్ గంగాధర్, దేవినూతల వీఏఏ మధుప్రియ పాల్గొన్నారు.

కొట్లాటపై కేసు

ఇంకొల్లు, ఆగస్టు 1 : ఇంకొల్లు వడ్డెర కాలనీకి చెందిన భూలక్ష్మి కొంతకాలంగా చీటీ పాటలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో కొంతమందికి తిరిగి చెల్లించాల్సిన డబ్బులు ఇవ్వలేక ఐపీ దాఖలు చేసి, నోటీసులు పంపింది. దీనిపై చీటీలు కట్టిన కోఫూరి రంగయ్య ఆదిమ్మ, అజయ్ తదితరులు వారి కట్టిన సొమ్ము తిరిగి చెల్లించాలని అడిగే విషయంలో భూలక్ష్మికి వారికి మధ్య మాటామాట పెరిగి కొట్లాటకు దారి తీసింది. ఈ ఘటనలో భూలక్ష్మికి గాయాలు అయ్యాయి. భూలక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మల్లికార్జునరావు తెలిపారు.

నూరుశాతం లక్ష్యంగా పింఛన్‌ల పంపిణీ

- ఇంటింటికీ వెళ్లి ఇచ్చిన సచివాలయ ఉద్యోగులు
- పర్యవేక్షించిన అధికారులు
- ఆసుపత్రిలో ఉన్న లబ్ధిదారులకూ అందజేత
- పథకాలు పారదర్శకంగా చేరాలి
- ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి


పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి

వాడరేవు(చీరాలటౌన్), ఆగస్టు 1 : ప్రభుత్వం నిస్సహాయకులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా చేరేలా అధికారులు కృషి చేయాలని ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి అన్నారు. చీరాల మండల పరిధిలోని వాడరేవు గ్రామంలో గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం ఆర్డీవో నిర్వహించారు. ఈసందర్భంగా నేరుగా లబ్ధిదారులను కలిసి పెన్షన్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బల్లికురవ : బల్లికురవ మండలంలోని 21 గ్రామం పంచాయతీలో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రత్యేకాధికారి సురేంద్ర, ఎంపీడీవో హనుమారెడ్డి పరిశీలించారు. కొప్పెరపాలెం, గుంటుపల్లి గ్రామాలలో వృద్ధులు, వితంతువులకు పింఛన్లను అధికారులు దగ్గరుండి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికీ సంచివాలయ ఉద్యోగులు వెళ్లి పింఛన్‌లను అందజేస్తున్నట్లు చెప్పారు. మెదటిరోజు మండలంలో 7789కిగాను 7381 మందికి అందజేశామని, సాయంత్రానికి 95 శాతం పంపిణీ జరిగిందని తెలిపారు. నర్సారావుపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధుడి వద్దకు వెళ్లి పింఛన్ అందజేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సుమతి, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ కోటేశ్వరరావు (బుజ్జి) పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పింఛన్‌లు పంపిణీ చేసిన ఆర్డీవో

మార్టూరు : పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, టీడీపీ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు. మండలంలో మొత్తం 10032 మంది ఉండగా వారిలో 9713 మందికి పంపిణీ చేశారు. నాగరాజుపల్లి గ్రామంలో పింఛన్‌ల పంపిణీని ఆర్డీవో గంధం రవీందర్ పరిశీలించి వృద్ధులకు అందజేశారు. రేషను బియ్యం పంపిణీని కూడా పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రశాం తి, ఎంపీడీవో నితిన్, పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ, సర్పంచ్ దాసరి నరేంద్రబాబు పాల్గొన్నారు. మార్టూరులో పంచాయతీ కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు, యద్దనపూడిలో టీడీపీ నాయకుల పర్యవేక్షణలో పింఛన్‌లను పంపిణీ చేశారు.

పర్చూరు : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం మండలంలో అధికారులు, టీడీపీ శ్రేణులు కలిసి పంపిణీ చేశారు. పర్చూరు సచివాలయంలో లబ్ధిదారులకు ఆర్డీవో జీ రవీందదర్ పెన్షన్‌ను అందజేశారు. బా పట్ల డీఎంహెచ్‌వో విజయలక్ష్మిపరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పర్చూరులో పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ఆర్డీవో రవీందర్

చినగంజాం : మండల పరధిలోని 12 గ్రామ పంచాయతీలలో 97.2 శాతం పింఛన్‌లను పంపిణీ చేసినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో ఎన్.వేణుగోపాలకృష్ణమూర్తి తెలిపారు. మండలంలో మొత్తం 6002 మంది పింఛన్‌దారులుండగా, వారిలో 5834 మందికి పెన్షన్ అందజేసినట్లు తెలిపా రు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, టీడీపీ కూట మి నాయకులు పాల్గొన్నారు.


బల్లికురవలో పింఛన్ ఇస్తున్న ప్రత్యేకాధికారి

చెప్పింది చేస్తాం : పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే కొండయ్య


పింఛన్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల : చెప్పింది చేస్తాం. చేసేది చెప్తాం. అదే సీఎం చంద్రబాబు నాయుడు, ఎన్డీఏ కూటమి సిద్ధాంతమని ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య చెప్పారు. గురువారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కొండయ్య ఉదయం 5 గంటల నుంచి మున్సిపల్ కమీషనర్ చక్రవర్తి ఇతర అధికారులు, సిబ్బంది, నాయకులుతో కలసి పట్టణ పరిధిలో పెన్షన్ల సొమ్మును లబ్ధిదారులకు వారి, వారి ఇళ్ల వద్ద పంపిణీ చేశారు. అంనతరం రూరల్ పరిధిలోని అక్కాయిపాలెంలో పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయా సందర్భాల్లో ఆయన మాట్లాడుతూ చెప్పింది చేస్తాం. చేసేదే చెప్తామని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు దిశానిర్దేశంతో సంబంధిత అధికారులు, నాయకులు, కార్యకర్తలతో కలసి పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. అదే విధంగా నియోజవకర్గం మొత్తంలో కూడా ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెన్షన్లు పంపిణీలో వారి, వారి పరిధుల్లో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయించటంలో తమ వంతు పాత్ర పోషించటం చరిత్రలో ఇదే ప్రధమం అన్నారు. ఇదంతా సీఎం చంద్రబాబు కార్యదక్షతకు నిదర్శనమని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చీరాలలో సీఐలకు స్థానచలనం



చీరాల, ఆగస్టు 1 : పోలీస్ అధికారుల బదిలీలలో భాగంగా ఇప్పటికే చీరాల వన్‌టైన్ సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న శేషగిరిరావును బదిలీ చేశారు. ఆయన స్థానంలో గుంటూరు రేంజి వీఆర్‌లో ఉన్న మారీదు శ్రీనివాసరావును చీరాల వన్‌టౌన్ స్టేషన్ సీఐగా నియమించారు. ఈ నేపథ్యంలో చీరాల టూటౌన్, రూరల్ సీఐలకు కూడా స్థానచలనం కలగనున్నట్లు సమాచారం. అందులో భాగంగా చీరాల టూటౌన్‌కు ప్రస్తుతం మార్కాపురం సీఐగా పనిచేస్తున్న ఏ.వెంకటేశ్వర్లు, రూరల్ సీఐగా ప్రస్తుతం త్రిపురాంతకం సీఐగా పనిచేస్తున్న ఎస్. సుబ్బారావు బదిలో పై రానున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ క్రమంలో ప్రస్తుం టూటౌన్ సీఐ సోమశేఖర్, రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యన్నారాయణలకు బదిలీ అనివార్యమని తెలుస్తోంది. ఇక చీరాల డీ ఎస్పీ నూతనంగా బదిలీపై రానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికి అందిన సమాచారం మేరకు ఆవుల శ్రీనివాసరావు నియమితులయ్యే అవకాశం ఉంది. టెక్నికల్‌గా కొన్ని నిబంధనలను పరిగణలోకి తీసుకుని ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

మార్టూరు సీఐగా శేషగిరిరావు

మార్టూరు : మార్టూరు సీఐగా పనిచేస్తున్న రాజశేఖర్‌రెడ్డి స్థానంలో ఎన్.శేషగిరిరావును నియమించారు. ఆయన గుంటూరులో వీఆర్ నుంచి బదిలీపై మార్టూరుకు వస్తున్నారు. 2010 నుంచి ఆయన మార్టూరు ఎస్ఐగా 20 నెలలు పనిచేశారు. శుక్రవారం ఆయన ఇక్కడ సీఐగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

పేదలకు చేయూత అభినందనీయం


వీల్ చైర్లు పంపిణీలో పాల్గొన్న సీఐ కృష్ణయ్య

అద్దంకిటౌన్, ఆగస్టు 1 : పేదలకు ఆయా సంస్థలు, వ్యక్తులు తమ వంతు సహాయ సహకారాలను అందించి వారికి చేయూత నివ్వడం అభినందనీయమని అద్దంకి సీఐ పి.కృష్ణయ్య అన్నారు. గురువారం మండలంలోని మణికేశ్వరం గ్రామంలో యునైటెడ్ హ్యూమన్ రైట్స్ అద్దంకి ఆధ్వర్యంలో ఉచిత వీల్ చైర్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అద్దంకి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.కృష్ణయ్య హాజరై పలువురికి వీల్‌చైర్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఐసీఎం డైరెక్టర్ సీహెచ్ ఇస్రాయేలు, పాస్టర్ ఎం.బెంజిమెన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

అద్దంకి, ఆగస్టు 1 : పట్టణంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేందుకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ శివప్రసాద్ తెలిపారు. 14వ వార్డు, 5వ వార్డు పరిధిలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని తెలిపారు.